


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 10 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 234 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## జడ్జీలకు పదోన్నతులు, బదిలీలు



12లో

## కామారెడ్డి గడ్డతోటి నాకు పుట్టుక నుంచే

# అనుబంధం ఉన్నది



. కామారెడ్డి: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో హైస్పీడ్‌తో దూసుకుపోతున్న సీఎం కేసీఆర్ గురువారం కామారెడ్డిలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు. కామారెడ్డితో తనకు పుట్టుక నుంచే అనుబంధం ఉందని చెప్పారు. తన తల్లి పుట్టింది కామారెడ్డిలోనేనని, చిన్ననాడు తాను ఇక్కడే పెరిగానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా కామారెడ్డితో తనకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని తెలిపారు. కామారెడ్డి గురించి సీఎం కేసీఆర్ ఇంకా పలు విషయాలు చెప్పారు.

'కామారెడ్డిలో తనకు దీవెన ఇవ్వడానికి వచ్చిన అశేష జనవాహినికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. కామారెడ్డి గడ్డతోని నాకు పుట్టుక నుంచే సంబంధం ఉన్నది. బీబీ పేట మండలం కోనాపూర్ గ్రామాన్ని గతంలో పోసానిపేటగా పిలిచేది. మా అమ్మ పుట్టింది ఆ ఊర్లోనే. ఆరుగొండలో మా మేనమామలు ఉండేది. చిన్నప్పుడు మా అమ్మ, అమ్మమ్మతోటి వచ్చినప్పుడు రైలు కట్ట పక్కన బాదల్ సింగ్ అనే మార్వాడి ఇంట్ల ఉండేది. అడ్తిలో ఆరుగొండకు చెందిన నిమ్మల జివ్వారెడ్డి గారి అడ్తి చాలా ఫేమస్ అడ్తి. మేం అక్కడ కూడా ఉండేది' అని సీఎం గుర్తు చేసుకున్నారు.

'కామారెడ్డితో అంతకు మించిన అనుబంధం ఏందంటే.. మన నీళ్లలో ఎంత దోపిడీ జరిగిందో ప్రజలకు తెలయజేయడానికి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన తర్వాత 45 రోజులపాటు జలసాధన ఉద్యమాన్ని చేసినం. అప్పుడు పార్టీ నుంచి మండలానికో బ్రిగేడియర్‌ను వేసినం. నా అదృష్టం కొద్ది కామారెడ్డి మండల బ్రిగేడియర్‌గా నేనే ఇక్కడికి వచ్చి పనిచేసిన. గులాబీ కూలీ చేసి పరేడ్ గ్రౌండ్ సభకు పోవాలని నాడు పార్టీ పిలుపునిస్తే ఎక్కడి వాళ్లు అక్కడ కూలీ పనిచేసి నిధులు రాబట్టింద్రు. నేను కూడా ఇక్కడి దేశాయ్ బీడీ ఫ్యాక్టరీలో కూలీ పనిచేసిన' అని సీఎం చెప్పారు.

'తెలంగాణ ఉద్యమ ప్రారంభంలో కామారెడ్డి న్యాయవాదులు అందరికంటే ఎక్కువ చైతన్యం చూపించారు. ఇక్కడ న్యాయవాదిగా ఉన్న మా బావగారు రామారావుగారు, మిత్రుడు తిరుమల్‌రెడ్డిగారి నాయకత్వంలో కామారెడ్డి బార్ అసోషియేషన్ తెలంగాణ కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఇలా తీర్మానం చేసిన తొలి బార్ అసోషియేషన్ కామారెడ్డి బార్ అసోషియేషన్. అది ఉద్యమానికి చాలా ఊపునిచ్చింది. అనంతరం కామారెడ్డిలో ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసి, యావత్ తెలంగాణ ఉప్పెనలా తయారై తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నం' అన్నారు.

**ఎన్నికల తర్వాత పాత, కొత్త తేడా లేకుండా బీడీ కార్మికులందరికీ పెన్షన్ : సీఎం కేసీఆర్**

కామారెడ్డి: దేశంలో ఈ పదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టినన్ని ప్రజా సంక్షేమ పథకాలను మరే పార్టీ చేపట్టలేదని సీఎం కేసీఆర్ చెప్పారు. తాను కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశానని, కార్మికుల సాధకబాధకాలు తనకు బాగా తెలుసని అన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉన్నారని, కాని ఒక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్నదని తెలిపారు. ఇవాళ కామారెడ్డిలో నామినేషన్ వేసిన సీఎం.. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగించారు.

'నేను కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన. దేశంలో మొత్తం 16 రాష్ట్రాల్లో బీడీలు చేసేటోళు ఉన్నరు. ఒక్క తెలంగాణలో తప్ప ఏ రాష్ట్రంలో బీడీ కార్మికులకు పెన్షన్‌లు ఇవ్వడంలేదు. ఇప్పటిదాకా 2014 ఏడాదికంటే ముందే బీడీ కార్మికులుగా ఉన్న వాళ్లకు మాత్రమే పెన్షన్‌లు ఇస్తున్నం. 2014 తర్వాత బీడీ కార్మికులుగా మారిన వాళ్లకు పెన్షన్‌లు రావడంలేదు. అందుకే కొత్త బీడీ కార్మికులకు కూడా పెన్షన్‌లు ఇయ్యాలె అనే విషయాన్ని మా ఎమ్మెల్యేలు, ఇతర నేతలు నా దృష్టికి తెచ్చింద్రు. ఎన్నికల తర్వాత పాత, కొత్త తేడా లేకుండా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి బీడీ కార్మికురాలికి పెన్షన్ వస్తుంది. ఇది నా హామీ' అని సీఎం చెప్పారు.

'సమైక్య రాష్ట్రంలో వ్యవసాయం మొత్తం నాశనం పట్టింది. తెలంగాణ వచ్చిన తర్వాత తండ్లాడి వ్యవసాయాన్ని గాడిన పెట్టుకున్నం. కరెంటు వెలుగు జిలుగులు సాధించినం. 24 గంటల కరెంటు ఇచ్చుకుంటున్నం. దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నడు. రైతుబంధు నిజంగా దుబారానేనా..? మరె ఇట్ల మాట్లాడెటోళ్లను ఏమనాలె%ా%? రైతుబంధు కొనసాగాలంటే ఏం చెయ్యాలె..? బీఆర్ఎస్ పార్టీ గెలువాలె. అందుకే ఓటు వేసేటప్పుడు బాగా ఆలోచించి వేయాలె' అని సూచించారు.

'ఇప్పుడు ఒక్కో ఎకరానికి రెండు విడతల్లో కలిపి ఏడాది రూ.10 వేల రైతు బంధు వస్తున్నదని, ఎన్నికల తర్వాత రైతుబంధు పథకం కింద ఇచ్చే పెట్టుబడి

## జనంలో ఉండే ఎమ్మెల్యే కావాల్నా? జైలుకు పోయే దొంగ కావాల్నా.

### కొడంగల్‌లో కేటీఆర్



జనంలో ఉండే ఎమ్మెల్యే కావాల్నా.. జైలుకు పోయే దొంగ కావాల్నా అని కొడంగల్ ప్రజలను మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అడిగారు. మీకు ఏం కావాలి? ఎవరు కావాలి? అనేది డిసైడ్ చేసుకోవాలని కొడంగల్ ఆడబిడ్డలు, అన్నదమ్ముల్ని కోరారు. కొడంగల్ రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ.. గత 55 ఏండ్లు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చినా కొడంగల్‌లో ఎన్నడూ జరగని అభివృద్ధిని.. ఈ ఐదేండ్లలో పట్నం నరేందర్ రెడ్డి చేసి చూపెట్టారని తెలిపారు. కొడంగల్‌కు డిగ్రీ కాలేజీకి తీసుకొచ్చింది నరేందర్ రెడ్డి. దౌల్తాబాద్‌కు జూనియర్ కాలేజీ తెచ్చింది నరేందర్ రెడ్డి. కొడంగల్‌లో, కోస్గిలో, మద్దూర్‌లో 50 పడకల ఆస్పత్రి, ఇంకొక 50 పడకల ఆస్పత్రి, 30 పడకల ఆస్పత్రి తెచ్చింది నరేందర్ రెడ్డి' అని అన్నారు.


**ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆరే సీఎం**

రేవంత్ రెడ్డి ఎగురుడు, దుంకుడుకు ఎక్కువ రోజులు పట్టదని.. తొందరలోనే మళ్లీ చిప్పకూడు తింటాడని కేటీఆర్ జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి అవుతా అని ఆయన కలలు కంటున్నాడని అన్నారు. పిల్ల దొరికిందో లేదో ముహూర్తం పెట్టుకున్నట్టు.. ఇంకా పిల్ల దొరక్కుండానే డిసెంబర్ 9 అని ముహూర్తం పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. డిసెంబర్ తొమ్మిదో.. పదో ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ధీమా

## కాంగ్రెస్‌లో ఆగని

# అసమ్మతి జ్వాలలు

**పోటాపోటీగా నామినేషన్ల దాఖలు**
**కాంగ్రెస్‌కు తలనొప్పిగా అసమ్మతి**
**అభ్యర్థులను ప్రకటించని స్థానాల్లోనూ పోటాపోటీగా నామినేషన్ల సమర్పణ**
**మరో 5 స్థానాలకు అభ్యర్థుల ఖరారు**



హైదరాబాద్, నవంబర్ 9 (అక్షరం న్యూస్)
నామినేషన్ల దాఖలుకు గడువు ముగుస్తున్నా కాంగ్రెస్‌లో మాత్రం ప్రతిష్ఠంభన తొలగడం లేదు. ఇప్పటికే ప్రకటించిన అభ్యర్థులపై క్షేత్రస్థాయిలో తీవ్ర అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. మిర్యాలగూడ, సూర్యాపేట, చార్మినార్, తుంగతుర్తి, పటాన్‌చెరు స్థానాలకు గురువారం రాత్రి అధిష్ఠానం అభ్యర్థులను ఖరారు చేసింది. అయితే అంతకుముందే ఆశావహులు ఎవరికి వారు నామినేషన్లు వేయడంతో కార్యకర్తల్లో గందరగోళం నెలకొన్నది. సూర్యాపేట నుంచి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి నామినేషన్లు వేశారు. సూర్యాపేట టికెట్ వ్యవహారం కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారింది. పటేల్ రమేశ్‌రెడ్డి, ఆర్ దామోదర్‌రెడ్డి ఇద్దరూ పార్టీకి కావాల్సిన వారే. ఎవరికి టికెట్ ఇచ్చినా మరొకరు మద్దతు ఇచ్చే పరిస్థితి లేదు. మద్దతు లేకుంటే ఎవరికి టికెట్ ఇచ్చినా కాంగ్రెస్ గెలిచే అవకాశం లేదని పీసీసీ భావిస్తున్నది. ఈ క్రమంలో గురువారం రాత్రి విడుదల చేసిన జాబితాలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. నర్సాపూర్‌లో అభ్యర్థిగా నర్సారెడ్డి నామినేషన్ దాఖలు చేయగా.. పీసీసీ నాయకుడు మనోహర్‌రెడ్డి కూడా వేశారు. మిర్యాలగూడ అభ్యర్థిని ప్రకటించలేదు. గురువారం ఉదయం బత్తుల లక్ష్మారెడ్డి నామినేషన్ వేయగా రాత్రి ఆయన పేరును అధిష్ఠా నం ప్రకటిచింది. బాన్సువాడ కాంగ్రెస్ నాయకుడు బాలరాజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటంతో అక్కడ పరిస్థితిని చక్కబెట్టేందుకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ రంగంలోకి దిగారు. నర్సాపూర్‌లో గాలి అనిల్‌కుమార్‌కు బదులు రాజిరెడ్డికి టికెట్ ఇవ్వడంతో అనిల్‌కుమార్ ఇప్పటికే నామినేషన్ వేశారు.

మిగతా 2లో..

## గజ్వేల్‌లో నామినేషన్ దాఖలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్



సిద్దిపేట : గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ తన నామినేషన్ పత్రాలను ఆర్వో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఎర్రవల్లి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో గజ్వేల్‌కు వెళ్లారు కేసీఆర్. నామినేషన్ దాఖలు అనంతరం గజ్వేల్ నుంచి హెలికాప్టర్‌లో కామారెడ్డికి కేసీఆర్ బయల్దేరారు కేసీఆర్.

## ఆర్మూర్ ఎన్నికల ప్రచారంలో

# అపశృతి..

### ప్రచారం రథంపై నుంచి కిందపడ్డ మంత్రి కేటీఆర్.. స్వల్పగాయాలు



2లో..

## కూతుర్ని ప్రేమిస్తున్నాడని.. యువకుడి

# దారుణ హత్య

### అన్నోజిగూడలో ఘటన



2లో..

## 15 జిల్లాలకు

# వర్ష సూచన

### రెండ్రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు



## కామారెడ్డి గడ్డతోటి నాకు పుట్టుక నుంచే
# అనుబంధం ఉన్నది

సాయాన్ని రూ.16 వేలకు పెంచబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీల ఇంకొకాయన 24 గంటల కరెంటు వేస్ట్ అంటున్నడు. కేసీఆర్ ఏం పనిలేక కరెంటును వృథా చేస్తున్నడు అంటున్నడు. 3 గంటల కరెంటు చాలు అంటున్నడు. నిజంగా 24 గంటల కరెంటు వృథానా..? కేవలం 3 గంటల కరెంటు సరిపోతదా..? మరె ఇట్లాంటి మాటలు మాట్లాడెటోళ్లను ఏం చెయ్యాల్నో తెలుసా..? ఓటుతో బుద్ధి చెప్పాలె. ప్రజల చేతిలో ఉన్న ఏకైక వజ్రాయుధం ఓటు. దాన్ని కరెక్టు వాడుకోవాలె' అని సీఎం చెప్పారు.

ఎవడైతే 50 లక్షల నగదుతో దొరికిండో.." కామారెడ్డి సభలో సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు
బీజేపీ నాయకులేమో మోటార్లకు మీటర్లు పెట్టాలని అంటుంటే.. కాంగ్రెస్ నాయకులేమో కరెంటు వద్దు రైతుబంధు వద్దు అంటున్నారని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. కామారెడ్డిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం.. రైతులపై కాంగ్రెస్ వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీకి ఎవుసం.. ఎద్దు ఏమైనా తెలుసా? నాగలి పట్టిండా? అని ప్రశ్నించారు. నేను కాపోణ్ని, ఇప్పుడు కూడా వ్యవసాయం చేస్తా కాబట్టి రైతు బాధ తెలుసని అన్నారు.

ధరణి రాకముందు రైతులకు ఎంతమంది భర్తలు ఉండేటోళ్లు. వీఆర్వో ఒక భర్త. గిరిదవారీ ఒక భర్త. తాసీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్, ఆయనమీద రెవెన్యూ సెక్రటరీ.. సీసీఎల్ఏ, రెవెన్యూ మంత్రి ఉండేటోళ్లు. ఇండ్ల ఎవరికి కోపం వచ్చినా.. కైలాసం ఆటల పెద్దపాము మింగినట్టే. భూమికి గోవిందా. ఎల్లయ్య భూమి పుల్లయ్యకు రాసి, పుల్లయ్యది మల్లయ్యకు రాసి.. జుట్లు ముడేసి.. వాళ్లకు తాకట్లు పెట్టి. ఆఫీసుల చుట్టు తింపి. వేలు, లక్షలు గుంజిండ్రు. వాళ్లను నాశనం పట్టిచ్చిండ్రు.' అని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ధరణి పోర్టల్ తెచ్చినమని స్పష్టం చేశారు. ధరణి ద్వారా భూ యాజమాన్యం మార్చేందుకు తన దగ్గర ఉన్న అధికారాన్ని ప్రభుత్వం.. రైతులకే అప్పగించిందని వివరించారు. మీరు బొటనవేలు పెడితేనే భూ యాజమాన్యం మారుతుంది తప్ప.. దాన్ని మార్చే పవర్ రాష్ట్ర ముఖ్యమంత్రికి కూడా లేదని స్పష్టం చేశారు. అలాంటి ధరణిని తీసేస్తే రైతుబంధు ఎట్ల వస్తది? రైతుబీమా ఎట్ల వస్తది? వడ్లు కొన్న పైసలు ఎట్ల వస్తయని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. ధరణి తీసేస్తే పాత గిరిద్వారీలు.. వీఆర్వోలు వస్తరు. అప్పుడు మల్ల ఆఫీసుల చుట్టుతిరిగే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామని అనేటోళ్లను బంగాళాఖాతంలో వేయాలని ప్రజలకు సూచించారు. ఓటేసే ముందు పార్టీల ఫిలాసఫీ ఏంటి? వాళ్ల ఆలోచన సరళి ఏంటనేది ఆలోచన చేయాలని కోరారు.

ఆ మహాత్ముడే ఇప్పుడు నాపై పోటీకొస్తడంట
' తెలంగాణ ఉద్యమం అప్పుడు గిట్లనే నన్ను అగ్రతిప్పలు పెట్టిండ్రు.. కాలికి పెడితే మెడకు.. మెడకు పెడితే కాలికి. ఎడ్డం అంటే తెడ్డెం అని.. అవునంటే కాదని.. ఎన్ని రకాల గోసలు పెట్టాలో అన్ని పెట్టిండ్రు. చివరకు నాకు తిక్కరేగి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ శవయాత్రనా? తెలంగాణ జైత్రయాత్రనా అని బయల్దేరితే.. ఎక్కడికక్కడ మీరు నరసింహులై లేస్తే.. ఊర్లన్ని ఉద్యమాలైతే.. సకల జనుల సమ్మె జరిగితే అప్పుడు దిగొచ్చి తెలంగాణ ప్రకటన చేసిండ్రు. వెంటనే ఇచ్చిండ్రా అంటే మల్ల ఏడాదిన్నర ఎగవెట్టిండ్రు. సకల జనుల సమ్మె అని యావన్మంది ఉద్యోగులు, ప్రజలు, రైతులు మొత్తం రోడ్ల మీదకు వచ్చి కొట్లాడితే.. చివరకు తెలంగాణల నూకలు పుట్టకుండా అయితయని అప్పుడు ముందుకొచ్చిండ్రు. ఇది కాంగ్రెస్ పరిస్థితి. ఆ తర్వాత వచ్చిన తెలంగాణను కూడా బతకనీయొద్దు.. దీన్ని ముందల పడనీయద్దు.. రాజకీయ అస్థిరత తేవాలని ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేసింది. ఎవడైతే కొనడానికి వచ్చి 50 లక్షల నగదుతో పట్టుబడ్డడో.. ఇప్పుడు ఆ మహాత్ముడే కామారెడ్డిల నామీద పోటికొస్తడంట. ఎవరికి ఏం బుద్ధి చెప్పాల్నో మీరే నిర్ణయం చేయాలి.' అని ప్రజలను కోరారు.

ధరణిని తీసేసి అక్కడ పడేస్తాం అని అనేటోళ్లు కావాల్నా.. ?
వచ్చిన తెలంగాణను వచ్చిన్నం చేయడానికి టీఆర్ఎస్ పార్టీని అస్థిరం చేయడానికి వచ్చి ఎవడైతే 50 లక్షల నగదుతో దొరికిండో.. ఆయన్నే తీసుకొచ్చి ఇవాళ కేసీఆర్ మీద పోటికి పెడతరంట. దీనిమీద

## జనంలో ఉండే ఎమ్మెల్యే కావాల్నా? జైలుకు పోయే దొంగ కావాల్నా

వ్యక్తం చేశారు.

రేవంత్ రెడ్డి పైసలను నమ్ముకున్నడు
రేవంత్ రెడ్డి చిల్లరగాడు.. 20 ఏండ్ల కింద సున్నాలు వేసుకునేటోడు. వాడు కూడా పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. గోడల మీద సున్నాలు వేసుకునేటోడికి ఇవాళ వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. 'బ్లాక్‌మెయిల్ చేయాలి, రియల్ ఎస్టేట్ దందాలు చేయాలి. వాళ్లను బెదిరించాలి. వీడిని బెదిరించాలి. సెటిల్‌మెంట్లు చేయాలి. ఏదో ఒకటి చేసి నాలుగు పైసలు సంపాదించాలి.' అనేది రేవంత్ నైజమని వివరించారు. రేవంత్ రెడ్డి నమ్ముకున్నది ప్రజలను అని.. దాంతోనే సర్పంచ్‌లను కొంటున్నడు.. ఎంపీటీసీలను కొంటున్నడు.. లీడర్లను కొంటున్నడని తెలిపారు.

కామారెడ్డి ప్రజలు తీర్పు చెప్పాలి. ఆ బాధ్యత మీ మీద ఉంది.' అని సీఎం కేసీఆర్ అన్నారు. ఆలోచించి.. విచక్షణ చేసి ఎవరి ప్రవర్తన ఏంటనేది చూసి ఓటేయాలని సూచించారు. ఆలోచించి ఓటేయాలి తప్ప ఆగమాగం ఓటేయొద్దని అన్నారు. నేను చెప్పిన నాలుగు మాటలను.. మీరు గ్రామాలకు వెళ్లిన తర్వాత చర్చకు పెట్టాలని సూచించారు. ఇది నిజమా? కాదా? అని చర్చించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయం, వాస్తవం గెలవాలని.. దానికోసమైనా ప్రజలు చర్చకు తేవాలని కోరారు. రైతుబంధు వద్దు.. 24 గంటల కరెంటు వద్దు.. ధరణిని తీసేసి అక్కడ పడేస్తాం అని అనేటోళ్లు కావాల్నా.. ప్రజల్ని కడుపులో పెట్టుకుని చూసేటోళ్లు కావాల్నా? నిర్ణయించుకోవాలని సూచించారు.

రైతుల దగ్గరికి పోతే కాళ్లు ఇరగ్గొడతమని చెప్పినం
ఆనాడు తెలంగాణ వచ్చేనాటికి వలసలు పోవుడు.. బతుకపోవుడు.. చెట్టుకొకలు.. పుట్టకొకలు అయినం. ఆగమాగం అయినం. ఇయ్యాళ కాపాడుకోవాలి? నిలబెట్టుకోవాలని ఐదారు పనులు చేసినం. ప్రాజెక్టుల ద్వారా చెరువులు, కాల్వలకు నీళ్లు ఇచ్చినం. మన దగ్గర నీళ్లకు ట్యాక్స్ లేదు. రద్దు చేసినం. పాత బకాయిలు ఉంటే మాఫీ చేసినం. ఇయ్యాళ్ల కూడా ప్రాజెక్టుల ద్వారా చెరువుల కింద కానీ రఖం కట్టుడు లేదు. అదేవిధంగా కరెంటు 24 గంటలు ఫ్రీ ఇస్తున్నం. గతంలో రైతులను బాగా బాధపెట్టేది. ఇయ్యాళ ఎవడైనా కరెంటోడు వచ్చి.. నువ్వు ఎన్ని హార్స్ పవర్లు పెట్టినవ్. నీకు రెండు బోర్లు ఉన్నయా? మూడు బోర్లు ఉన్నయా? అని ఎవరైనా అడుగుతున్నరా? వాళ్లను రైతుల దగ్గరకి పోవద్దని.. పోతే కాళ్లు ఇరుగతయి బిడ్డ అని చెప్పినం. కాబట్టి ఎవరు కూడా ఇవాళ రైతులను బాధపెడతలేరు. 24 గంటల కరెంటు వస్తుంది. రైతుకు ఇంత పెట్టుబడి ఉండాలని.. రైతుబంధు స్కీం పెట్టుకున్నం. ఎవరికైనా అపాయం జరిగితే ఆ కుటుంబం రోడ్డున పడొద్దని రైతుబీమా పెట్టుకున్నం. ధాన్యం మీ దగ్గర కొంటే ప్రభుత్వానికి డబ్బులు రావు. ఏటా 500, వెయ్యి కోట్ల నష్టం వస్తది. అయినా సరే అని చెప్పి.. మొత్తం ధాన్యం మీ ఊరికే వచ్చి కొంటున్నం. డబ్బులు కూడా వెంటనే వేస్తున్నం. యాసంగి పంట వరకు ధాన్యం డబ్బులు, రైతుబంధు వస్తున్నాయి. రెండు కలిసి పెట్టుబడికి సరిపోతున్నాయి.అప్పులు తీసుకోవాల్సిన బాధ పోతుంది. ' అని సీఎం కేసీఆర్ అన్నారు. రైతాంగాన్ని నిలబెట్టుకోవాలి.. వ్యవసాయాన్ని స్థిరీకరించాలనే పద్ధతితో ముందుకుపోతున్నమని అన్నారు. ఇలా పెన్షన్లు కావచ్చు.. అనేక సంక్షేమ కార్యక్రమాలు కావచ్చు. గొర్రెల పెంపకం కావచ్చు.. చేపల పిల్లలు కావచ్చు. ఏ వృత్తికి ఆ వృత్తి వాళ్లు పైకి రావాలని అందర్నీ ఆదుకున్నామన్నారు. 'తెలంగాణ రాకముందు మన గతి ఎట్లుండె. మన చెరువులు ఎట్లుండే. మన చెరువులు మొత్తం బోసిపోయి ఉండె. మిషన్ కాకతీయ ద్వారా చేసుకుంటే.. ఈరోజు బ్రహ్మాండంగా 33వేల కోట్ల రూపాయల చేపలను తెలంగాణ ఎగుమతి చేస్తుంది. ఇలా అన్ని వర్గాలు ప్రజలను కడుపుల పెట్టుకని పోతున్నాం.' అని తెలిపారు. పదేండ్ల నుంచి శాంతిభద్రతలు ఎట్లున్నయి? ఒక్కరోజు కర్ఫ్యూ లేదు. కల్లోలం లేదు. వానలు బాగపడి కరువు కూడా లేదని అన్నారు. ఓటు వేసే ముందు అభ్యర్థిని చూడాలి.. అభ్యర్థి వెనుక ఉన్న పార్టీని చూడాలి.. ఏ ప్రభుత్వం ఏర్పడితే మంచిదో అది కూడా చూడాలని ప్రజలకు సూచించారు.

కామారెడ్డికి కేసీఆర్ ఒక్కడు రాడు
కలలో కూడా అనుకోని అనేక సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో అమలు చేస్తున్నామని సీఎం కేసీఆర్ చెప్పారు. కంటి వెలుగు అనే కార్యక్రమం ఎప్పుడైనా విన్నరా? చరిత్రల ఏ ప్రభుత్వమైనా చేసిందా? అని ప్రశ్నించారు మూడు కోట్ల మందికి కంటి పరీక్షలు చేసి దాదాపు 80 లక్షల మందికి కంటి అద్దాలు ఇచ్చినం. ఈ పని ఎవరైనా చేసిండ్రా అని నిలదీశారు. ' గతంలో ప్రైవేటు ఆస్పత్రికి వెళ్తే డాక్టర్లు అడ్డమైనా దోపిడి చేసేది. ఇష్టమైన ఆపరేషన్లు చేసేది. ఇయ్యాళ్ల అమ్మ ఒడి వాహనాలు పెట్టి.. కేసీఆర్ కిట్ పెట్టి బ్రహ్మాండంగా ప్రసవాలు అన్ని ప్రభుత్వ దవాఖానాల్ల జరుగుతున్నాయి. మాతా, శిశు మరణాలు తగ్గినయ్.' అని అన్నారు. వైద్య రంగం కావచ్చు.. విద్య రంగం కావచ్చు. వ్యవసాయ రంగం కావచ్చు.. పెట్టుబడులు వస్తున్నాయి. పరిశ్రమలు వస్తున్నాయి. ఐటీ రంగం పెరుగుతుంది. అని తెలిపారు. కేసీఆర్‌తో పాటు కామారెడ్డికి కూడా పరిశ్రమలు, ఐటీ రంగం కూడా వస్తాయన్నారు. కేసీఆర్ ఒక్కడు రాడు.. కేసీఆర్ వెంబడి చాలా వస్తాయని చెప్పారు. ఇప్పుడు చెబితే నరికినట్టు అయితది.. రేపు అందరికి కనబడ్తదని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని బంగారు తునకలా తయారు చేసి మీకు అప్పగిస్తా అని హామీ ఇచ్చారు.

రేవంత్ రెడ్డి.. నువ్వు లీడర్లను కొంటున్నావ్ కావచ్చు కానీ.. కొడంగల్ ప్రజలను కొనలేవని స్పష్టం చేశారు. నీకు అంత సినిమా లేవన్నారు.

రేవంత్ రెడ్డికి డబ్బులు ఎక్కువై.. బాగా బలిసికొట్టుకుండు
కొడంగల్ ప్రజలను కొంటానని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడని.. వాళ్లను అంగడి సరుకు అనుకుంటున్నాడని కేటీఆర్ తెలిపారు. ' కాంగ్రెసోళ్లు సాటుకు వస్తరు. రాత్రి 10 తర్వాత వచ్చి మామా అంటరు. అల్లుడు అంటరు. బావ అంటరు.. బామ్మర్ది అంటరు. బాబాయ్ అంటరు. ముదిరాజ్ సోదరుల దగ్గరికి పోతరు. అన్న.. నాకే ఓటేస్తా అని ప్రమాణం చేయమని అడుగుతరు. చేతుల ఇన్ని పైసలు పెడతరు. గౌడ సోదరుల దగ్గరికి పోయి.. అన్న ఎల్లమ్మ మీద ప్రమాణం చేయి అని అంటరు. తాండల్లో గిరిజన అన్మదమ్ముల దగ్గరికి వచ్చి నాకే ఓటేయ్యి అని సేవాలాల్ మీద ప్రమాణం చేయంటరు. ' అని అన్నారు. అలాంటప్పుడు మోసాన్ని మోసంతోనే జయించాలని.. ముళ్లను ముళ్లతోనే తీయాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డికి డబ్బులు ఎక్కువై.. బాగా బలిసికొట్టుకుండు అని.. అందుకే కాంగ్రెసోళ్లు పైసలిస్తే బరాబర్ తీసుకోవాలని సూచించారు. 'వాళ్ల దగ్గర పైసలు తీసుకున్న తర్వాత ప్రమాణం చేయమంటే.. చెయ్యి చాపి.. కండ్లు మూసుకుని మనసులో తుపాల్ తుపాల్ తుపాల్ అని అనుకోవాలి. బయటకు యాక్టింగ్ చేయాలి.' అన్నారు. బయటకు యాక్టింగ్ చేసి కారు గుర్తుకే ఓటు గుద్దాలని అన్నారు.

## కాంగ్రెస్‌లో ఆగని
# అసమ్మతి జ్వాలలు

ఈ విషయాన్ని పార్టీ దృష్టికి తీసుకెళ్లడంతో చర్చించారు. మహేశ్వరంలో పారిజాత నర్సింహారెడ్డి స్థానంలో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి టికెట్ ఇచ్చారు. దీంతో ఇరువురు నేతలు నామినేషన్లు దాఖలు చేశారు. తనకే పార్టీ బీఫామ్ ఇవ్వాలని పారిజాత నర్సింహారెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

వనపర్తి టికెట్ దక్కకపోవడంపై మాజీ మంత్రి చిన్నారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. టికెట్ ఆశించి భంగపడ్డ ఆదిలాబాద్ కాంగ్రెస్ నేతలు సాజిద్‌ఖాన్, గండ్రత్ సుజాత, సంజీవ్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. గురువారం వారు ఆదిలాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకొన్న రాజకీయ బ్రోకర్ అని మండిపడ్డారు. తుపాకీ, కత్తులు లేకుండా హత్యలు చేసే వ్యక్తి రేవంత్ అని ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు, సర్పంచ్ నూనావత్ రమేశ్ మహబూబాబాద్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. వరంగల్ పశ్చిమ నుంచి జంగా రాఘవరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ తరఫున ఒకటి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) నుంచి సింహం గుర్తుపై మరొకటి, మొత్తం రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎల్ రమేశ్‌కు అందజేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం తనకు బీ–ఫాం ఇస్తుందన్న నమ్మకం ఉన్నదని తెలిపారు.

తుంగతుర్తిలోనూ తీవ్ర అసంతృప్తి..
తుంగతుర్తి టికెట్ విషయంలోనూ పార్టీలో తీవ్ర అసంతృప్తి రేగింది. ఇక్కడ దాదాపు 20 మంది అభ్యర్థులు టికెట్ ఆశిస్తున్నారు. టికెట్ తనకే వస్తుందని కొన్నాళ్లుగా సీనియర్ నేత అద్దంకి దయాకర్ ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు ఇటీవల బీఆర్ఎస్‌ను వీడి, కాంగ్రెస్‌లో చేరిన మోత్కుపల్లి నర్సింహులు కూడా టికెట్ ఆశించారు. రాష్ట్ర కార్యాలయంతోపాటు బెంగళూరు, ఢిల్లీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కానీ చివరికి బీఆర్ఎస్ నుంచి వచ్చిన మాజీ ఎమ్మెల్యే మందుల సామేల్‌కు టికెట్ కేటాయించారు. దీంతో అద్దంకి దయాకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్టీ మారినా ఫలితం లేదంటూ మోత్కుపల్లి నర్సింలు తన సన్నిహితుల దగ్గర వాపోతున్నారు.

నేతల తీరుపై ప్రధానకార్యదర్శి ఆగ్రహం
కాంగ్రెస్‌లో నెలకొన్న ప్రతిష్ఠంభనపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రచారంలో అనుసరిస్తున్న తీరుపైనా ఆయన రాష్ట్ర నాయకులపై మండిపడినట్టు సమాచారం. ప్రచారం తీరు సక్రమంగా లేదని అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రచారాన్ని ముమ్మరం చేయాలని, ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని హెచ్చరించినట్టు పార్టీ వర్గాలు వెల్లడించారు. ప్రతిష్ఠంభన నెలకొన్న నియోజకవర్గ అభ్యర్థులకు సంబంధించి తుది నిర్ణయం తీసుకునేందుకు కేసీ వేణుగోపాల్ రంగంలోకి దిగారు. పార్టీ ముఖ్యనేతలతో గురువారం రాత్రి హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. ప్రకటించాల్సిన నాలుగు నియోజకవర్గాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సూర్యాపేట, తుంగతుర్తి, మిర్యాలగూడ, చార్మినార్ నియోజకవర్గాలకు సంబంధించి సర్వే నివేదికలు తెప్పించుకొని తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం.

కార్యాలయాన్ని ధ్వంసం చేసినందుకు టికెట్
కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు అభ్యర్థిని మార్చింది. నీలం మధు ముదిరాజ్ స్థానంలో కాట శ్రీనివాస్‌గౌడ్‌కు టికెట్‌ను కేటాయించింది. కాట శ్రీనివాస్‌గౌడ్‌కు మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, నీలం మధుకు సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి మద్దతుగా నిలిచారు. వాస్తవానికి నీలం మధుకు టికెట్ ఇస్తామని చెప్పడంతోనే ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల విడుదల చేసిన మూడో జాబితాలో నీలం మధు పేరు ప్రకటించారు. కాట శ్రీనివాస్‌గౌడ్‌కు టికెట్ దక్కకపోవడంతో ఆయన అనుచరులు పార్టీ కార్యాలయంపై దాడి చేసి రేవంత్ ఫ్లెక్సీలను, ఫొటోలను చింపి తగులబెట్టారు. బుధవారం నీలం మధు, శ్రీనివాస్‌గౌడ్ పోటాపోటీగా నామినేషన్లు వేశారు. దీంతో పార్టీ టికెట్ తమకేనని ఇద్దరూ చెప్పుకొచ్చారు. చివరకు గురువారం రాత్రి ప్రకటించిన జాబితాలో శ్రీనివాస్‌గౌడ్ పేరును ఖరారు చేశారు. 'పార్టీ కార్యాలయంపై దాడి చేసి, ఫొటోలు తగులబెడితే టికెట్లు ఇస్తారా?' అంటూ కాంగ్రెస్ పార్టీలో చర్చ జరుగుతున్నది.

అత్త స్థానంలో కోడలు..
పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఆది నుంచి వివాదాలతో నడుస్తున్నది. తొలుత అత్త వచ్చిం ది. తర్వాత కోడలు వచ్చింది. అత్తకు పౌరస త్వం లేకపోవడంతో చివరికి సీటు కోడలికి దక్కింది. కొడలి వారసత్వం ఓటు మీద అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. చివరికి కోడలు యశస్వినీరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె నామినేషన్‌పై ఆర్వో పలు ప్రశ్నలు అడిగారు. ఓటు హక్కు సర్టిఫైడ్ కాపీ ఒరిజినల్ కావాలని సూచించారు. పార్టీ ఏ ఫాం, బీ ఫాంలు 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోపు అందజేయాలని ఆదేశించారు. పరిశీలనలో యశస్విని నామినేషన్ ఉంటుందా, తిరస్కరణకు గురవుతుందా? అనే చర్చలు నడుస్తున్నాయి.



## గజ్వేల్‌లో నామినేషన్ దాఖలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్

అక్కడ మధ్యాహ్నం 2 గంటల లోపు కేసీఆర్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం అక్కడ నిర్వహించే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు. కేసీఆర్ ప్రసంగంపై జనాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వరాలయంలో సీఎం కేసీఆర్ శనివారం ప్రత్యేక పూజలు చేసిన సంగతి తెలిసిందే. నామినేషన్ వేసే ముందు ప్రతిసారి సీఎం కేసీఆర్ కోనాయిపల్లి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఆలయంలో తొలుత ధ్వజస్తంభానికి మొక్కి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నామినేషన్ పత్రాలను స్వామి వారి సన్నిధిలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు పూజలు నిర్వహించి నామినేషన్ పత్రాలను అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి శాసనసభకు వేసే(రెండు సెట్లు) నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు.

విజయాల పరంపర
కోనాయిపల్లి వెంకన్నకు పూజలు చేసిన ప్రతిసారి సీఎం కేసీఆర్ కేసీఆర్‌కు విజయం వరించింది. 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి 1989, 1994, 1999, 2001, 2004, 2009, 2014, 2018లో జరిగిన ఎన్నికల సమయంలో ఈ ఆలయంలో నామినేషన్ పత్రాలకు పూజలు చేసి, నామినేషన్ వేశారు. అన్ని సందర్భాల్లోనూ విజయం సాధించారు. మరో విశేషం ఏమిటంటే, 2001లో టీడీపీకి, శాసనసభ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఆపై ఈ ఆలయంలోనే పూజలు చేసి టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) పార్టీని సీఎం కేసీఆర్ ప్రకటించారు

## 15 జిల్లాలకు
# వర్ష సూచన

**హైదరాబాద్, నవంబర్ 9 (అక్షరం న్యూస్)**
బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండ్రోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈశాన్య రుతుపవనాల రాకతో రాష్ట్రంలోని పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు గురువారం తెలిపింది. హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, జగిత్యాల, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, ఖమ్మం, నాగర్‌కర్నూల్, నల్లగొండ, రంగారెడ్డి, సూర్యాపేట, నారాయణపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు హెచ్చరికలు జారీచేసింది. ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్టు తెలిపింది. బుధవారం రాత్రి హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది.

## జడ్జీలకు పదోన్నతులు, బదిలీలు

**హైదరాబాద్, నవంబర్ 9 (అక్షరం న్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా 16 మంది సీనియర్ జడ్జీలకు జిల్లా జడ్జీలుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు గురువారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతులు కల్పించి, ఇతర కోర్టులకు బదిలీ చేసింది. వీరితోపాటు మరో 17 మంది జిల్లా జడ్జీలను కూడా బదిలీ చేసింది.వీరంతా ఇప్పటికే కేసుల విచారణ పూర్తి చేసి రిజర్వులో పెట్టిన వాటిలో తీర్పులు వెల్లడించాలని ఆదేశించింది.

## ఆర్మూర్ ఎన్నికల ప్రచారంలో అపశృతి

**హైదరాబాద్, నవంబర్ 9 (అక్షరం న్యూస్)**
ఆర్మూరు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రచార రథం రెయిలింగ్ విరగడంతో మంత్రి కేటీఆర్ ప్రచారం రథంపై నుంచి కిందపడ్డారు. మంత్రి కేటీఆర్‌తోపాటు ఎంపీ సురేష్‌రెడ్డి, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కూడా ప్రచార రథంపై నుంచి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో మంత్రికి, ఇతర నేతలకు స్వల్ప గాయాలయ్యాయి.ప్రచారం రథం నడుపుతున్న వ్యక్తి ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వాహనం రెయిలింగ్ విరిగిపోయింది. దాంతో నేతలకు పట్టుదొరకక కింద పడిపోయారు. ప్రచార రథం రెయిలింగ్ విరగగానే భద్రతా సిబ్బంది పట్టుకోవడంతో నేతలకు పెను ప్రమాదం తప్పింది.

## కూతుర్ని ప్రేమిస్తున్నాడని.. యువకుడి
# దారుణ హత్య

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 9: కూతుర్ని ప్రేమించాడన్న కోపంతో ఓ యువకుడి మర్మాంగాలపై కారం చల్లి, కర్రలతో దాడిచేసి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. గజ్వేల్‌కు చెందిన దరావత్ సుశీల, తన కుమారుడు కరణ్(18)తో కలిసి 15 ఏండ్ల కిందట అన్నోజిగూడలోని లక్ష్మీనర్సింహ కాలనీకి వచ్చింది. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి ఇంటికి సమీపంలోనే మహారాష్ట్రకు చెందిన కుటుంబాలున్నాయి. ఈ కుటుంబాలకు చెందిన ఓ బాలిక(15)తో కరణ్‌కు పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం ప్రేమగా మారింది. వీరిద్దరూ తరచూ కలుసుకుంటున్నారు.బుధవారం రాత్రి బాలిక ఇంట్లో ఎవరూ లేరు. దీంతో యువకుడు ఆమె ఇంటికి వెళ్లాడు. యువకుడిని గమనించిన బాలిక తల్లిదండ్రులు, సోదరులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాలికను వేరే గదిలో బంధించి.. కరణ్‌ను మరో గదిలో వేసి కర్రలు, బెల్టుతో చితకబాదారు. మర్మాంగాలపై కారం చల్లుతూ రాత్రి 8.30 గంటల నుంచి 11.30 గంటల వరకు దాడి చేశారు. చుట్టుపక్కల ఎవరూ లేని సమయంలో యువకుడిని అతడి ఇంటి ముందు పడవేశారు. ఇంట్లోకి వెళ్లి అపస్మారక స్థితిలో పడిపోయిన కరణ్‌ను గమనించిన తల్లి.. ఇరుగుపొరుగు సహాయంతో ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానకు తరలించింది.దవాఖానలో పరీక్షించిన వైద్యులు యువకుడు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. సమాచారం అందుకున్న పోచారం ఐటీసీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరిపారు. బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు విచక్షణ రహితంగా దాడి చేసి, హత్య చేసినట్టు గుర్తించారు. దాడికి పాల్పడిన బాలిక సోదరుడు శింగాడే కరణ్(18), తండ్రి శింగాడే దోండిభా(45), తల్లి రాధాబాయి(34), బంధువులు సురేశ్ (30), నామ్‌దేవ్ (22), సుధీర్(20), మాధవ్(30), కందు (45), జల్బా(32), గజానంద్(27)ను అదుపులోకి తీసుకున్నారు.

## అయిజ ప్రజా చైతన్య యాత్ర అలంపూర్ నిరుద్యోగ జెఏసి

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్09/అక్షరం న్యూస్:–మండల పరిధిలో
అయిజ లో ప్రజా చైతన్య యాత్ర అలంపూర్ నిరుద్యోగ జెఏసి. అలంపూర్ నియొకవరం నిరుద్యోగ జెఏసి తరపున అయిజ ప్రజా చైతన్య యాత్ర, అలాగే భిక్షాటన కూడా చేయడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం చదువుకున్న వారికి 10సంవత్సరాల లో ప్రభుత్వ జాబ్స్ ను ఫీలప్ చెయ్యకుండా మా 10సంవత్సరాల కాలనీ మా డబ్బును మా వయసును కోల్పోయము అనేకమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కావునా నిరుద్యోగులుగా మార్చిన ఇలాటి నియంత కేసీఆర్ ప్రభుత్వం మాకు వద్దు. మళ్ళీ కేసీఆర్ వస్తే 5సంవత్సరాలు జాబ్స్ ఉండవు. వచ్చే తరాలకు కూడా జాబ్స్ వేస్తారు అనే నమ్మకం లేదు. రైతులకు రుణమాఫీ,వృద్ధ్యాప పింఛన్స్ దళిత బంధు,రైతు బందు,2పడకల ఇండ్లు,బర్రెలు,గొర్రెల పేరుతో ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి రావచ్చు అని ఈ చదువుకున్నవారితో అవసరం లేదని ఉద్దేశంతో కేసీఆర్ ఉన్నారు. ఈ పథకాలు కొందరికే దక్కుతున్నాయి కానీ అందరికి దక్కడం లేదు.మిత్రులారా ఉద్యోగ నోటిఫికేషన్ ఫీజులే 222కోట్ల రూపాయలు ప్రభుత్వం కు పోయాయి కానీ ఒక్క జాబ్ నింపలేదు. తెలంగాణ లో ఉన్న బిడ్డలకు జాబ్స్ రాకుండా హైదరాబాద్ లో ఉన్న రక రకాల రాష్టల వారికి ఉద్యోగ అవకాశం కలిపించారు తన పార్టీని దేశమంతా పెట్టుకోవడానికి ఆ రాష్ట్ర ప్రజల సానుభూతిని పెంచుకోవడానికి. ఉదాహరణకు మొన్నటి పోలీసు రిజల్ట్ హైదరాబాద్ లో 60మార్కులు వస్తే జాబ్ వచ్చే మిగతా32జిల్లాలోని విద్యార్థులకు 120మార్కులు వస్తే కూడా జాబ్స్ రాలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి. ఇప్పుడు కేసీఆర్ ను గద్దె దించకుంటే తెలంగాణ ఆస్తులు అమ్మి. దేశాలలో ఉన్న మిగతా రాష్టలలో తన పార్టీ బలోపేతానికి అమ్మి పడేస్తారు. లేదా ఇక్కడ ఆదాయాన్ని మిగతా రాష్టలకు తరలిస్తారు. అప్పుడు ధనిక తెలంగాణ రాష్టం పేద రాష్టం గా మారుతుంది. పేద రాష్టంగా మారితే అసంగీక సంఘటనలు దొంగలుగా దోపిడీ దారులుగా కిడ్నాప్ ర్లుగా హంతకులుగా నక్షల్స్ గా వ్యభిచారము లాంటి సంఘటనలు పెరుగుపోతాయి యువకులలో పెద్దలలో ఈ బంగారు తెలంగాణ లో బతుకులే లేనట్టు అయిపోతాయి. కావునా 18 సంవత్సరాలు ఓటు హక్కు ఉన్న యువకుల నుండి మధ్య వయస్కుల నుంచి వృద్ధ్యాపము కలిగిన ప్రతి ఓటరు కూడా రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కొరకు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని కొత్త ప్రభుత్వం ను ఏర్పాటు చెయ్యాలని. తెలంగాణ రాష్ట్ర ప్రజలను అల్లంపూర్ నియోజకవర్గ జెఏసి నుంచి కోరుకుంటున్నాము. ఇట్టి కార్యక్రమంలో అల్లంపూర్ నియోజకవర్గ నిరుద్యో అధ్యక్షుడు గిత్తల రాముడు,ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్యయా నిరుద్యోగ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 10 మంది అభ్యర్థులు, 16 నామినేషన్‌లు

**-ఆర్ఓ చంద్రకళ తెలిపారు.**
**-శుక్రవారం నామినేషన్లకు చివరి రోజని తెలిపారు.**
**-ఆర్ఓ కార్యాలయం చాంబర్ లోకి 3 గంటలోపు వచ్చిన అభ్యర్థుల నామినేషన్ లు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని**
**-అలంపూర్ రిటర్నింగ్ అధికారి డీ చంద్రకళ తెలిపారు.**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్09/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఅలంపూర్ నియోజకవర్గ ఆర్ఓ కార్యాలయంలో ఈ రోజు 10 మంది అభ్యర్థులు, 16 నామినేషన్ లు వేశారని ఆర్ఓ చంద్రకళ అన్నారు. అనంతరం గురువారం అలంపూర్ రిటర్నింగ్ అధికారి ఆఫీసులో ముందుగా ఉండవెల్లి మండలం,పుల్లూరు గ్రామానికి చెందిన విజయుడు, బీఆర్ఎస్ బీఫారంతో, ప్రతిపాదించిన వ్యక్తుల మార్పుతో మూడు సెట్ల నామినేషన్ సమర్పించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్ రెడ్డి ఉన్నారన్నారు. అనంతరం బీజేపీ తరపున అలంపూర్ కు చెందిన చిన్న మల్లయ్య బీ ఫారం లేకుండా నామినేషన్ వేశారని, శాంతినగర్ కు చెందిన బంగి లక్ష్మన్న బీజేపీ పార్టీ తరపున ఒకటి, ఇండిపెండెంట్ గా మరో నామినేషన్ వేశారని తెలిపారు. బీఎస్పీ పార్టీ తరపున అలంపూర్ మండలం పుల్లూరుకు చెందిన ఎమ్ సీ కేశవులు రెండు సెట్ల నామినేషన్ వేయగా, శాంతినగర్ కు చెందిన బీఎస్ పీ నుండి రెండో వ్యక్తిగా ఆర్ ఎస్ ప్రసన్న కుమార్ రెండు సెట్ల నామినేషన్ వేశారని తెలిపారు. మేరమ్మ బీజేపీ తరపున ఒకటి, స్వతంత్రంగా ఒకటి నామినేషన్ వేశారని, బీఆర్ఎస్ బీఫారమ్ దక్కని ప్రేమలత పుల్లయ్య, బీజేపీకి చెందిన మాదన్న స్వతంత్ర అభ్యర్థులుగా గురువారం నా మూడోసెట్ సమర్పించడం జరిగిందని అన్నారు. మరియు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ తరపున గట్టు మండలం లింగాపురానికి చెందిన లింగన్న రెండు సెట్ల నామినేషన్ వేయగా,ఎర్రవల్లికి మండలం, యక్తాపూర్ గ్రామానికి చెందిన బీసన్న స్వతంత్ర అభ్యర్థిగా సింగిల్ సెట్ నామినేషన్ వేశారని అన్నారు. బీఫారాలు ఇవ్వని అభ్యర్థులు గడువులోగా అందజేయాలని ఆర్ఓ చంద్రకళ సూచించారు. శుక్రవారం నామినేషన్లకు చివరి రోజని తెలిపారు. ఆర్ఓ కార్యాలయం చాంబర్ లోకి 3 గంటలోపు వచ్చిన అభ్యర్థుల నామినేషన్ లు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని అలంపూర్ రిటర్నింగ్ అధికారి డీ చంద్రకళ తెలిపారు. నామినేషన్ వేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు, సెట్ల వివరాలు

**విజయుడు-బీఆర్ఎస్-3సెట్లు**
బంగి లక్ష్మన్న-బీజ-2 సెట్లు,లింగన్న%--%ఎఐఎఫ్బీ-2,కేశవులు -బిఎస్పీ- 2 ఆర్ఎస్ ప్రసన్న కుమార్-బీఎస్పీ-1,చిన్న మల్లయ్య-బీజేపీ-1 సెట్,మేరమ్మ-బీజేపీ%--%1,మాదన్న-స్వతంత్ర-1,ప్రేమలత-స్వతంత్ర-1,మేరమ్మ-స్వతంత్ర-1
బీసన్న-స్వతంత్ర-1

## ఎన్నికల ఫిర్యాదులను నేరుగా తెలియజేయండి

### 30 మానకొండూర్, 31హుజూరాబాద్, నియోజక వర్గాల జనరల్ అబ్జర్వర్ యం.ఆర్. రవికుమార్,ఐఏఎస్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/ నవంబర్ 09 (అక్షరం న్యూస్):**
అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా మానకొండూర్, హుజూరాబాద్ నియోజక వర్గాలకు సంబందించిన ఫిర్యాదులు ఏవైన ఉన్నట్లైతే తనకు తెలియజేయాలని సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ యం.ఆర్. రవికుమార్, ఐ ఏ ఎస్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ బి కరీంనగర్ సర్క్యూట్ రేస్ట్ హౌస్ లో మానకొండూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల సాధారణ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ యం.ఆర్. రవికుమార్ ఐ ఏ ఎస్ మాట్లాడుతూ, సాధారణ ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ జిల్లాలోని మానకొండూర్, హుజూరాబాద్ నియోజక వర్గాలలో ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే, వాటిని స్వయంగా స్వీకరించడానికి ఉదయం 9 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు కరీంనగర్ లోని ఆర్ అండ్ బి వసతి గృహం (సర్క్యూట్ రెస్ట్ హౌస్) లో అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. అదే విధంగా ఫోన్ నెంబర్ 8121292341 ద్వారా కూడా ఫిర్యాదు చేయ వచ్చని, తనకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.


## కొదురుపాక చెక్ పోస్ట్ ఆకస్మి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 09 (అక్షరం న్యూస్):**
సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గురువారం రోజున జిల్లా ఎస్పీ బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొదురుపాక చెక్ పోస్ట్ తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు..
వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ని డిఎస్పీ నాగేంద్రచరి తో కలసి పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు.
ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రచరి ,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు..

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు




**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 500 మందికి ఖండువాలూ కప్పి స్వాగతించారు.**

**కరీంనగర్ జిల్లా బ్యూరో,09 నవంబర్ (అక్షరం న్యూస్)**
కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్ గ్రామంలోని బీ ఆర్ గార్డెన్స్ లో జరిగిన సమావేశంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ కు,జనాలు ఘణ స్వాగతం పలికారు.కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోపాల్ పూర్ గ్రామంలోని బీ ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన చేరికల సభలో బి ఆర్ ఎస్ మరియు బిజెపి పార్టీల నుండి భూసారపు భూమయ్య మాజీ యం పి టి సి, దుబ్బసి హరీష్ (చందు భాయ్), బుర్ర బాబు గౌడ్ , మహిపాల్ రెడ్డి మరియు ధర్మ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వీరితోపాటు 500 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డి.సి.సి వైస్ ప్రెసిడెంట్ మడుపు మోహనాఛారి, కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, సాయిని తిరుపతి, ఎస్టీ సెల్ అధ్యక్షురాలు శకుంతలా దేవి మరియు మరికొందరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలాగే అన్ని గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## బైక్ పై వెళ్తున్న కారు ఢీకొట్టిన ఘటనలో బైకిస్టు మృతి

**- అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 09/ అక్షరం న్యూస్ : ఆర్ అండ్ బి నిర్లక్ష్యం వల్ల ఓ నిండు ప్రాణం బలైందని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్యరెడ్డి అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ రాజపుష్ప రేగలిగా లో నుంచి బయటకు వచ్చిన బైకిస్టును ఓ కారు ఢీకొట్టంది. దీంతో తీవ్ర గాయాలపాలైన బైకిస్టు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా స్ట్రీట్‌లైట్స్ లేక, రోడ్లు సరిగా లేకపోవడంతో ప్రజలు ఇలాంటి ప్రమాదాలకు గురవుతున్నట్లు ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, నాయకుల అలసత్వంతో ఇలాంటి ప్రమాదాలు జరగడం బాదకరమని అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రాణం పోయిందంటే బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేను మీ బిడ్డను మిరే కాపాడుకోవాలి...

**-ఢిల్లీకి రాజునైన హుజురాబాద్ కు కొడుకును.**
**-మీ కష్టసుఖాల్లో నేనున్నా ఆలోచించండి**
**-ఇల్లంతకుంట దేవాలయాన్ని మినీ యాదగిరిగుట్ట చేస్తా**



**కరీంనగర్ బ్యూరో, హుజురాబాద్/ నవంబర్09 (అక్షరం న్యూస్)**
రాజకీయంగా ఎంత ఎదిగిన ఎంత పెద్ద పదవిలో ఉన్న చివరికి ఢిల్లీకి రాజునైన హుజురా బాద్ నియోజకవర్గానికి కొడుకులా ఉంటానని హుజురా బాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. నేను మీ మధ్యలో తిరుగుతున్న మీ బిడ్డను మీరే కాపాడుకోవాలి అన్నారు.గురువారం ఇల్లంతకుంట మండలంలోని మర్రివాని పల్లి,బోగంపాడు, గడ్డివానిపల్లి ,టేకుర్తి గ్రామాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశం లోనే అగ్రగామిగా నిలిపిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలతో తెలంగాణ ప్రజలకు ఎలాంటి న్యాయం జరగదని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమవు తుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆలోచించి కొత్త మేనిఫెస్టో తయారు చేశారని ముఖ్యంగా మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పేరిట అర్హులైన మహిళలందరికీ నెలకు 3000 ఇవ్వనున్నామని, అలాగే గ్యాస్ సిలిండర్ కూడా 400 కి అందిస్తామన్నారు. అన్నపూర్ణ పేరుతో సన్న బియ్యం అందించనున్నామని, ఆరోగ్యశ్రీని కూడా 5 లక్షల నుంచి 15 లక్షలకు పెంచుతామన్నారు. అలాగే కెసిఆర్ ధీమా ఇంటింటికి బీమా అనే పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న వారి కుటుంబంలో ఎవరైనా పోషకులు మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షలు అందజేస్తామన్నారు. ప్రస్తుతం 2000 ఉన్న పెన్షన్ 5 వేలకు చేస్తామని 4000 ఉన్న వికలాంగుల పెన్షన్ దఫాలవారీగా 6000 చేస్తామని అన్నారు. గత 15 సంవత్సరాలుగా నియోజకవర్గం లోనే ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని వేడుకున్నారు. ఈసారి ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధిలో హుజురాబాద్ రూపురేఖలు మార్చి చూపిస్తానని అన్నారు. మరివానిపల్లిలో పెద్దమ్మ గుడి దేవాలయాన్ని కూడా కట్టిస్తానని హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరా లుగా మీ వాడిగా మీ వెంటే ఉంటున్నానని, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానని అన్నారు. ఒక్కసారి ఆలోచించి ఆశీర్వదించాలని కోరారు. ఇల్లంతకుంట లోని రామాలయాన్ని కూడా మినీ యాదగిరిగుట్టల తీర్చిదిద్దానని అన్నారు. నా కొంగు చాపి బిక్షం అడుగుతున్నా ఒక్క అవకాశం ఇవ్వండి, కొంగు పట్టి అర్థిస్తున్న ఒక్క అవకాశం ఇవ్వాలంటూ హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మొదలు ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసిన గొప్ప ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం మని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా ఉండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. గెలిచిన తర్వాత నియోజకవర్గంలోని అభివృద్ధి పనులన్నీ చేపించే బాధ్యత తీసుకుంటామన్నారు.

# తెలంగాణజాతి ఆత్మను అమ్ముకోదు

**- ఓటు అడుక్కుంటే వచ్చేది కాదు**
**- బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్**





**కరీంనగర్ జిల్లా బ్యూరో,హుజరాబాద్/ నవంబర్ 09 (అక్షరం న్యూస్):**
తెలంగాణ జాతి ఆత్మను అమ్ముకోదని, ఆత్మీయతతో ఉంటేనే ఆశీర్వదించి అక్కున చేర్చుకుంటారని హుజరాబాద్ ఎమ్మెల్యే భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. గురువారం ఆయన బిజెపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్టేట్ మీటింగ్లో ఆయన మాట్లాడారు. హుజూరాబాద్ కీర్తి ప్రతాక మరో సారి ఎగురబోతుందన్నారు. నేను ప్రజలకోసం నిబద్ధతతో పని చేస్తున్నా వ్యక్తిని అన్నారు. కొంగుంచాపితే, డాన్సులు వేస్తే, ప్లీజ్ ప్లీజ్ అని అడిగితే ప్రజలు ఓట్లు వేస్తారా అని ప్రశ్నించారు. ప్రజలకు నచ్చాలి సేవ చేస్తేనే ఓట్లు వేస్తారన్నారు. ఈ ఎన్నికల్లో కాలేశ్వరం నుంచి తీసుకొస్తున్న పైసలు పంచి పెడుతున్నారన్నారు. కులసంఘాల భవనాలకు పెద్దమ్మగుళ్ళకు, ఎల్లమ్మగుళ్ళకు, పోచమ్మగుళ్ళకు, బీరన్న గుళ్ళకు పైసలిస్తే తీసుకోవాలన్నారు. రోడ్లకి ఇచ్చిన ప్రొసీడింగ్ అన్నీ అమలు చేయాలని నిలదీయాలన్నారు. 2008, 2010లో రెండుసార్లు తెలంగాణ ఆత్మగౌరవ బావుట కోసం ఉప ఎన్నికల్లో పోటీ చేస్తే గెలిపించారని గుర్తు చేశారు. మచ్చ తేకుండా పని చేశానని, ఎక్కడికి పోయినా మీకు గౌరవం తెచ్చిన బిడ్డను నేనన్నారు. హుజురాబాద్ మీద ప్రేమలేక నేను గజ్వేల్ కుపోలేదన్నారు. నరకం చూపించిన కెసిఆర్ కు కొట్టేందుకు పోతున్నా అన్నారు. హుజూరాబాద్ లో నాతో ఉన్నవారిని స్టేషన్లో పెట్టి కొట్టి ఫోటోలు తీసి పంపే పోలీసులు పోవాలంటే కెసిఆర్ ఓడిపోవాలన్నారు. నా కంటికి కెసిఆర్ దుర్మార్గం మాత్రమే కనిపిస్తుందన్నారు. హుజూరాబాద్ ప్రజలారా ఇంటింటికీ వంద రూపాయలు ఇవ్వండన్నారు. చరిత్ర నిర్మాతలు నాయకులు కాదు ప్రజలే అన్నారు. ప్రధానిమంత్రి నన్ను పక్కన కూర్చోబెట్టుకొని బాధ్యత అప్పగించారన్నారు. ముఖ్యమంత్రి కావాలంటే ఒక్క దగ్గర గెలిస్తే సరిపోదని, తెలంగాణ అంతా తిరగాలన్నారు. ముఖ్యమంత్రి చేయాలంటే కసితో, కమిట్మెంట్ తో పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ పకడ్బందీగా నిర్వహించాలి

**రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా (ఐ.ఏ.ఎస్.) 1950, సి విజల్ ఫిర్యాదుల రిజిస్టర్ ఫిర్యాదుల పరిశీలన**

**జ్యోతి నగర్ నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణను పూర్తి పకడ్బందీగా,పారదర్శకంగా నిర్వహించాలని రామగుండం అసెంబ్లీ నియజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా(ఐ.ఏ.ఎస్) అన్నారు.గురువారం 23-రామగుండం రిటర్నింగ్ కార్యాలయానికి విచ్చేసిన రామగుండం నియోజక ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పర్యవేక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సి విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నామని, క్షేత్ర స్థాయిలో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలెన్స్, స్టాటిక్స్ బృందాలకు సమాచారం అందించి వాటిని పరిష్కరిస్తున్నామని రిటర్నింగ్ అధికారి ఎన్నికల సాధారణ పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు నామినేషన్, ఉపసంహరణ వివరాలు, అభ్యర్థుల వ్యయ పరిశీలన వివరాలు పరిశీలించి తగిన సూచనలు చేయడం జరిగింది. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్, రామగుండం కంట్రోల్ రూమ్ 18004256521 టోల్ ఫ్రీ నెంబర్ రిజిస్టర్ లను పరిశీలించి నియోజకవర్గం లోని స్టాటిక్ సర్వే లెన్స్, వీడియో సర్వేలెన్స్ బృందాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.సామాజిక మాధ్యమాలలో జరిగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్నికల పోలింగ్ సంబంధించి ఈ.వీ.ఎం. పరికరాలు, పోస్టల్ బ్యాలెట్, 12డి, పోలింగ్ స్టేషన్ లలో చేయవలసిన ఏర్పాట్లు, వసతులు, సదుపాయాలు, జాగ్రత్తలు, నియమ నిబంధనలు,ఇతర అంశాలపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్ జే. అరుణశ్రీ, పోస్టల్ బ్యాలెట్ 12 డి విభాగం నోడల్ అధికారి జ్యోతి, ఈ.వీ.ఎం. పరికరాల విభాగం నోడల్ అధికారి రామ్మోహన్రావు, ఏ.ఇ.ఆర్.ఒ. కుమారస్వామి, సహాయ వ్యయ పరిశీలన అధికారి అశోక్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## రాబోయే ఎన్నికల్లో ప్రకాష్‌గౌడ్ గెలుపొందాలని జేపీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 09/ అక్షరం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్ భారీ మెజారిటీతో గెలువాలని వట్టినాగులపల్లి బీఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు బక్కని సాయి ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం ఆయన జేపీ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కమలాకర్ కాచుకో చూసుకుందాం

## కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ సహించబోము

## అధికారంలోకి వచ్చేది మేమే - కాంగ్రెస్ అభ్యర్థి పురుమళ్ళ శ్రీనివాస్



**కరీంనగర్ జిల్లా బ్యూరో,09 నవంబర్ (అక్షరం న్యూస్)**

నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులతో కలిసి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా పురమల్ల శ్రీనివాస్ మాట్లాడిన హైలెట్స్కమలాకర్ కాచుకో చూసుకుందాం, నీ నిరంకుశత్వానికి తగ్గిన గుణపాఠం చెప్పేది మేమే, నాపై అవాకులు చవాకులు పేలితే అది నీ పిరికితనాన్ని బహిర్గతం చేస్తోంది, కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ సహించబోము, అధికారంలోకి వచ్చేది మేమేనమ్మకం తోటి నన్ను కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిపిన అధినాయకత్వానికి కృతజ్ఞతలు అందరినీ కలుపుకుని ప్రచారం చేస్తా,కరీంనగర్ అడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తా,అనంతరం నీ అక్రమాలకు అడ్డుకట్ట వేస్థ, కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎదిగాను.కొంతమంది దుష్ట శక్తులు నా ఎదుగుదలను ఓర్వలేక నాపై 20 25 కేసులు బనయించారు. 72 రోజులు నా కుటుంబానికి దూరం చేశారు. అందుకు తగ్గ ఫలితం త్వరలోనే అనుభవించ బోతున్నాడు. నాపై ఎస్సీ ఎస్టీ కేసులతో పాటు ఇతర కేసులు కూడా పెట్టించింది మంత్రి గంగులనే, నేను కాదని ఆ వెంకటేశ్వర స్వామి ఎదుట ప్రమాణం చేయగలడా సాండ్, ల్యాండ్, మైనింగ్, గ్రానైట్ మాఫియా,మస్ఫియాల నాయకుడు, ల్యాండ్ గ్రాబర్ కూడా మంత్రి గంగులనే కానీ, నన్ను మాఫియా తో పోల్చుతూ నాపై దుష్ప్రచారం చేస్తున్నాడు. మీ చుట్టూ ఉన్న అనుచరులు, కుటుంబ సభ్యులలో కొందరు మాఫియాల ద్వారా కొందరు పేదల భూములు కొన్నారు. అవన్నీ బయటికి వస్తాయి. నేను ఏదైతే నీకెందుకు ఈనెల 30న ఎవరేంది అనేది ప్రజలు నిర్ణయిస్తారు, నువ్వు చేసిన అభివృద్ధి కరీంనగర్ ప్రజలకు కాదు, నీ వ్యక్తిగత అవసరాల కోసమే పనులు చేపట్టావు తీగల వంతెన ప్రజల కోసం కాదు ఆయన కున్న 30 ఎకరాల భూమి కోసము ఆ భూమి పేదల నుంచి లాక్కున్నది, ఎక్కడ ఆయన భూములు ఉంటే అక్కడ అభివృద్ధి, అంగ రాజకీయ బలంతో ప్రజలను బెదిరిస్తే ఎందుకురుకుంటారు. తమ అనుచరులతో ఎవరు కుంభకోణాలు చేస్తున్నారో అందరికీ తెలుసు గుర్తులు నివాస గృహాలు ఎవరు ఎందుకు కూల్చారో ప్రజలు గమనించారు. నిరంకుశ నియంత పలను తరిమికొట్టాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు.దుర్లపాలెం నిర్ణయానికి ప్రజలు వచ్చారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ వైపు ప్రజల మద్దతు పెరుగుతోంది, తీగల వంతెన మానేరు రివర్ ఫ్రంట్ లు కాదు, పరిశ్రమ లు తెస్తే నియోజకవర్గం లో నాలుగు నుంచి ఐదు వేల మందికి ఉపాధి లభించేది, కేంద్రం ఇచ్చిన నిధులతో అభివృద్ధి జరుగుతుంటే, తాను నిధులు తెచ్చి చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు, కమిషన్ల కోసమే అనవసర పనులు చేపడుతున్న మంత్రి గంగుల, 70 ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందనేది ప్రజలందరికీ తెలుసు, దీనిలో అక్కరకు రాని అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీ దే, నేనే పంపించాను అని మంత్రి చెప్పుకోవటం ఆయన డొల్లతనానికి నిదర్శనం, నాకెన్ని ఓట్ల స్థాయి అనేది డిసెంబర్ 3న తెలుస్తది, ఈ కర్మ ఫలం దగ్గర పడ్డది, వడ్ల కుంభకోణం అందరికీ తెలుసు, 40 కిలోల బస్తాకు నాలుగు కిలోల కటింగ్ పెట్టి, పేద రైతుల నుంచి వేలకోట్లు కొల్లగొట్టావు. ఆ పాపం నీకు తగలబోతోంది. చావు రేవో తెలియాలని నిశ్చయం తో రంగంలోకి దిగాను. నన్ను గాని నా కార్యకర్తలపై గాని ఇలాంటి వ్యాఖ్యలు చేసిన సహించేది లేదు, పోలీసుల అండతో మా కార్యకర్తలపై కేసులు పెడితే గిన్నె శిక్షణ నీకు తప్పదు, సమావేశంలో ఆయనతోపాటు కరీంనగర్, నియోజక వర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మస్తాన్వలి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఎస్ఏ మోసిన్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, మునిగంటి అనిల్, కుర్రపోచయ్య సలీముద్దీన్, లైక్ గుర్రం వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి మరో అవకాశం కల్పించండి

### అందుబాటులోఉంటూ అభివృద్ధి చేస్తున్నా

### ఆలోచించి ఓటు వేయండి మీ ఓటే మీ ఐదేళ్ల జీవితాన్ని నిర్దేశిస్తుంది



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 9/అక్షరం న్యూస్:**

స్థానికంగా అందుబాటులో ఉంటున్న తనకు ఆశీర్వదించి మరొక అవ కాశం కల్పించిభారీ మెజార్టీతో గెలిపించా లని స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ అ న్నారు ఒక్క క్షణంలో వేసే ఓటు ఐదేళ్ల జీ వితాన్ని నిర్దేశిస్తుందని అభివృద్ధి చేసే వారి కే తమ విలువైన ఓటు వేయాలని సూచిం చారు గురువారం పట్టణంలో ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూగతఎన్నికల్లో గెలిచిన తాను అతి త క్కువ కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని అన్నారు గత ఐదేళ్ల లో సంవత్సర కాలం స్థానిక సంస్థల,ఎంపీ సహకార ఎన్నికలకే సరిపోగా రెండు సంవ త్సరాలు కరోనా మహమ్మారి వల్ల గడిచిపో యాయని మిగిలిన కేవలంరెండు సంవత్స రాల్లో నియోజకవర్గానికి తన శాయశక్తుల కుమించిఎంతో అభివృద్ధి చేశానని తెలిపా రు.పట్టణ కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పెద్ద చెరువు కట్టపై బ్రిడ్జి నిర్మాణం,మున్సిపాలిటీలో సిసి రోడ్లు, మురికి కాలువలు, కమ్యూనిటీ హా ళ్లు,నూతన బస్టాండ్ నిర్మాణం,ఇంటిగ్రేటెడ్ మార్కెట్,ఆయా మండలాలు గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాలువలతో పాటు తాగునీటి సమస్య పరిష్కారం చెక్ డ్యాముల వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టానని తెలిపారు.స్థానికేతరుడైన కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ రావు ని గెలిపిస్తే అంతా పీఏల రాజ్యమే ఏలుతుం దని, ఆయనప్రజలకు ప్రత్యక్షంగా అందు బాటులో ఉండే అవకాశం ఉండదని అన్నా రు అనంతరం ఎల్లారెడ్డి మండలంలోని రు ద్రారం గ్రామానికి చెందిన యువకులు మ హిళలు భారీ సంఖ్యలో గ్రామ ఉప సర్పం చ్ శేర్ల విజయలక్ష్మి విట్టల్ ఆధ్వర్యంలో ఎ మ్మెల్యే సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పా ర్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన వారి కి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు త న గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుదు ముల సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, డిసిసి బి డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆయా గ్రామాల స ర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలన కోరుకుంటున్నారు

### మాజీ ఎమ్మెల్యే గంగారాం



**మద్నూర్ / నవంబర్ 09(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరకోవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సౌదగర్ గంగారాం తెలిపారు. రాబోయే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో రాష్ట్ర ప్రభుత్వాన్ ఏర్పార్చడం జరుగుతుందని తెలిపారు. గురువారం రోజున జుక్కల్ నియోజక వర్గం అసెంబ్లీ ఒక సెట్ స్వాతంత్రంగా ,మరొక సెట్ కాంగ్రెస్ పార్టీ గా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌదరి కు నామినేషన్ పత్రాలు అందించడం జరిగింది. మద్నూర్ కేంద్రంలోని మైతలి ఫంక్షన్ హల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం ఏర్పార్చడం జరిగింది. ఈ సమావేశానికి జుక్కల్ నియోజక వర్గం నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరకున్నారు. సమావేశం లో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గంగారాం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు అన్ని వర్గాల వారు బి. ఆర్. ఎస్. పార్టీ అవినీతి పాలనతో విసుగు చెండటం జరిగిందని తెలిపారు. వారికీ తగిన బుద్దిలు ఓట్ల రూపం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించాలని కార్యకర్తలను ఉద్దేశించి చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేద ప్రజలకు , అన్ని వర్గాల వారికీ సమాతుల్య స్థానాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేద ప్రజలకు ఇండ్లు లేని వారికీ ఇందిరమ్మ గృహ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ గృహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భూమి లేని పేద ప్రజలకు వారి జీవన విధానానికి, కుటుంబ పోషణ కొరకు ఉచితంగా భూమలను ఇవ్వడం జరిగిందని సభ ముఖంగా తెలియ జేయడం జరిగింది. ఎన్నికలో రాష్ట్ర వ్యాప్తంతో పాటు కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడం జరుగుతుందని తెలిపారు. 13వ తేది తరువాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీ సైనికులు , క్రియ శిలా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతు గుర్తుకు ఓటు వేసి జుక్కల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఏర్పడాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే గంగారాం , సౌదగర్ అరవింద్, గంపల్వార్ గంగాధర్ , రమేష్ వాటానాలావార్ రమేష్ , గజ్జు పటేల్, నాగనాథ్ పటేల్, సుల్తాన్, నియోజాకా వర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి పరుస్తా

### :గంగాధర్ వాగ్మారె



**మద్నూర్ /నవంబర్ 09(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగాధర్ రెండవ సెట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మను చౌదరి కు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ప్రధాన మంత్రం అనంతరం పాత్రికేయ సోదరులతో మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం లో అభివృద్ధి అనేది ఏ కోశాన కనపడడం లేదు. అందుకే సీనియర్ జర్నలిస్ట్ అయిన నేను నియోజకవర్గంలో అభివృద్ధి మార్పుపై పిడికిలి బిగించి ఎన్నికల బరిలో నిల్చున్నాను ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి విద్య వైద్యం ఉపాధి రోడ్డు రవాణా సౌకర్యాలతో పాటు నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషిచేసి నిరుద్యోగ నిర్మూలన చేస్తానని పత్రికా ముఖంగా మీకు తెలియజేస్తున్న లేనియెడల నన్ను గల్లా బట్టి లాగి నాపై క్రిమినల్ కేసులు పెట్టండని మీకు మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను మన ప్రాంతంలో అప్పు దినుసులు ఎక్కువగా పండుతాయి కాబట్టి ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు ఏర్పాటు చేసుకొని నిరుద్యోగ నిర్మూలన కూడా పాట పాడు వచ్చు అదే కాకుండా లేండి ప్రాజెక్టు పనులను ప్రారంభించెల ప్రభుత్వాలను ఒప్పిస్తానని హామీ ఇస్తున్నాను మన స్థానిక ఆసుపత్రులలో పూర్తిస్థాయిలో డాక్టర్లను ఏర్పాటు చేసే విధంగా గట్టిగా కృషి చేస్తానని అంతేకాకుండా మా జర్నలిస్టు సోదరులకు డబుల్ బెడ్ రూములు కట్టిస్తానని హామీ ఇస్తున్న లేని పక్షంలో మీసాలు తీసుకొని శిరోమండనం చేసుకొని గాడిదపై ఊరేగుతానని పత్రిక ముఖంగా మీకు తెలియజేస్తున్న పత్రిక మిత్రులారా మీకు న్యాయం చేసి మీకు ఇళ్ల స్థలాలు ఇప్పించి ఇల్లు కట్టేస్తానని మల్లి ఒకసారి తెలియజేస్తున్నాను

## భద్రాచలంలో నామినేషన్ దాఖలు చేసిన వీరయ్య

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 9/ అక్షరం న్యూస్ : భద్రాచలం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా కార్యకర్తలతో ఇంటినుండి ప్రదర్శనగా బయలుదేరి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల అధికారి మంగీలాల్ కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, టీడీపీ నాయకులు రాజా, జయరాజ్ పాల్గొన్నారు.



## బీ.ఆర్ఎస్ పార్టీలో చేరిన వల్లభనేని అనిల్‌కుమార్





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 09/ అక్షరం న్యూస్ :**

మణికొండ మున్సిపాలిటీ చిత్రపురి హౌసింగ్ వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ సమక్షంలో చేరారు. గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిందన్నారు. రాజేంద్రనగర్ లో భారీ మెజారిటీ తో గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్క పేద కుటుంబానికి తెలంగాణ సంక్షేమ పథకాలను అందజేసిందన్నారు. పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో అనేక పథకాలకు ఆయన రూపకల్పన చేశారన్నారు. సినీ కార్మికులు బస్సు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వల్లభనేని అనిల్ కుమార్ మాట్లాడుతూ కేటీర్ ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు అనుచరుల కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. చిత్రపురి కాలనీ లో నీటి ఇబ్బంది చాలా ఉంది. అని ఎల్ఎస్.డబ్ల్యూ అపార్ట్మెంట్ కు ఫ్రీగా నీరు ఇవ్వాలి అన్ని కోరారు. చిత్రపురి లోని మిగతా అపార్ట్మెంట్ ల సబ్సిడీ ద్వారా నీరు అందించాలని కోరారు. సినీ కార్మికులు బస్సు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నాము అన్ని ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ప్రకాష్ గౌడ్ ఎన్నికల అనంతరం సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మణికొండ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, అధ్యక్షులు శ్రీరాములు, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్వి ఇంచార్జి శ్రావణ్, రాఘవేంద్ర, నీలేష్ దూబే, తెలంగాణ ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మి శ్రీ, ధనరాజ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తుషార్ కాంత మహంతి, జిల్లా కలెక్టర్ గౌతమ్



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)**

శాసనసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాటులో భాగంగా ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలల భవనంలో ఏర్పాటుచేసిన మోడల్ కౌంటింగ్ కేంద్రాన్ని ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు తుషార్ కాంత మహంతి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ ను చూసి, ఎన్ని వరసల్లో ఎన్ని ఇవిఎం లు భద్రపర్చునది అడిగి తెలుసుకున్నారు. కిటికీలు ఇటుకలతో పూర్తిగా మూసివేసింది, లేనిది పరిశీలించారు. మోడల్ కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి టేబుల్, పోస్టల్ బ్యాలెట్ టేబుల్, ఏజంట్ల టేబుళ్లు పరిశీలించారు. లెక్కింపు కొరకు ఏర్పాటుచేసిన 14 టేబుళ్లు, రాజకీయ పార్టీల ఏజెంట్లు చూడడానికి వీలుగా ఏర్పాటుచేసిన బ్యారికేట్, టేబుళ్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ కేంద్రానికి ఇవిఎం ల రవాణా, రిటర్నింగ్ అధికారి, ఇతర అధికారుల ప్రవేశం, అభ్యర్థుల, అభ్యర్థుల ఏజెంట్ల ప్రవేశాలను పరిశీలించారు. కళాశాల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్ లో 2, మొదటి అంతస్థులో 3 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పరిశీలకునికి వివరించారు.ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు భద్రత, ఇవిఎం ల కదలికలు, సిబ్బంది, అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్ల కదలికలపై చేపట్టాల్సిన చర్యల గురించి సూచనలు చేశారు.అనంతరం కళాశాలలో ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్, రిషిప్షన్ కేంద్రం భద్రతా ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు, కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ద్వారం సీల్, తాళాలను పరిశీలించారు. 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సిసి కెమెరాలను గమనిస్తూ ఉండాలన్నారు. అదనంగా మరో సీసీటీవీ ని ఏర్పాటుచేయాలన్నారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఎడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఏఇఇ విశ్వనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధికారులు తదితరులు ఉన్నారు.

## సత్తుపల్లిలో భారీ ర్యాలీలో జన సంద్రోహం..

**మట్టా దంపతుల నామినేషన్ దాఖలు..**

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులుతో**

**జై కాంగ్రెస్, జై మట్ట జై ,కాంగ్రెస్ అంటూ మారు మోగింది..**





**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తొలి మహిళా అభ్యర్థిని గా, సిపిఐ బలపరిచిన, తెలుగుదేశం పార్టీ అభిమానుల ఆసిస్సులతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సతీమణి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వేలాది మంది కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారీ ఊరేగింపు నడుమ సత్తుపల్లి లో కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి అసెంబ్లీ అభ్యర్దని గా నామినేషన్ వేశారు... మట్టా దంపతుల నామినేషన్ కార్యమానికి పట్టణం మొత్తం పాదయాత్ర గా తరలి వెళ్ళిన సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ పార్టీ నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు... డాక్టర్ మట్టా దంపతులు మాట్లాడుతూ ఇక్కడే పుట్టాం, ఇక్కడే పెరిగాము, ఇక్కడే ఉంటాము, స్థానిక బిడ్డ గా ఆదరించండి, భారీ మెజారిటీ తో గెలిపించండి... మా కుటుంబాన్ని నమ్మి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా టికెట్ ఇచ్చినందుకు జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కీ ధన్యవాదములు తెలిపిన మట్టా దంపతులు.... సత్తుపల్లి నియోజకవర్గం లో కలిసి వచ్చే అన్ని పార్టీలను, అన్ని వర్గాలను కలుపుకుంటూ ముందుకు సాగుతాం అని తెలిపారు... సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తాము అని తెలిపారు... సత్తుపల్లి నియోజకవర్గం లోకాంగ్రెస్ పార్టీ 30,000 మెజారిటీ తథ్యం అని తెలిపారు.. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, మహిళలు, యువత పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరిన ఏర్పుల శ్రీకాంత్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 09/ అక్షరం న్యూస్ :**

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని మణికొండ మున్సిపాలిటీ 14వ వార్డు కంటెస్టెడ్ క్యాండిడేట్ ఏర్పుల శ్రీకాంత్ అన్నారు. గురువారం ఆయన అనుచరులతో కలిసి బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ సమక్షంలో బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో 14 వ వార్డు నుంచి అత్యధిక మెజారిటీని సాధించేందుకు కృషి చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి , అధ్యక్షుడు శ్రీరాములు, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్వి ఇంచార్జ్ శ్రావణ్, రాఘవేంద్ర, నీలేష్ దుబే, ధనరాజ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి ఆశీర్వదించండి

**నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా**

**హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీష్**








హనుమకొండ/ఎల్కతుర్తి/నవంబర్ 09 (అక్షరం న్యూస్): హుస్నాబాద్ నియోజవర్గంలో జరిగిన అభివృద్ధిని గుర్తించి మూడోసారి తమను గెలిపించాలని హుస్నాబాద్ బి.ఆర్.ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని దామెరా, చింతలపల్లి, గోపాల్పూర్, బావుపేట,తిమ్మాపూర్, గుంటూరుపల్లి గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎ గ్రామానికి వెళ్ళిన హ గ్రామ ప్రజలు కోలాటలతో ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు అందని కుటుంబం లేదని, ఇది జగమెరిగిన సత్యం అని అన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు ఎన్నో మాయ మాటలు చెప్పి, ఓట్ల తర్వాత ప్రజలకు కనబడరని పేర్కొన్నారు. తాను చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. మరోసారి ఆశీర్వదించి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం బిఆర్ఎస్ మేనిఫెస్టో ను చదివి ప్రజలకు వినిపించారు. హుస్నాబాద్, హుజురాబాద్ నియోజకవర్గాల ఎన్నికల ఇంచార్జ్ ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అనుమానాలు వద్దు అని, మళ్లీ మూడవసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పదవి కోసం పదిమంది పోటీలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీ పెత్తనాన్ని మన తెలంగాణ రాష్ట్రంలో చేద్దామనుకుంటే ఊరుకునేది లేదన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని, ఐకమత్యంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో సతీష్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఎల్కతుర్తి మండలంలో మిగిలిన అన్ని పనులు పూర్తి చేయించే బాధ్యత తనదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులను నమ్మితే మోసపోతారని పేర్కొన్నారు. ఎల్కతుర్తి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఒడితేల సతీష్ కుమార్

# ఎర్రజెండాను ఆదరించండి

**కారం పుల్లయ్య ను అసెంబ్లీకి పంపించండి**

**పట్టణ ప్రముఖులను కలిసిన సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 9/ అక్షరం న్యూస్ :**
తెలంగాణ అసెంబ్లీలో భద్రాచల సమస్యలపై గళం విప్పి ఏజెన్సీ సమస్యల పరిష్కారానికి కారం పుల్లయ్యను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలి అని మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు కోరారు. గురువారం నాడు భద్రాచలం పట్టణంలో సిపిఐ ఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య పార్టీ రాష్ట్ర సభ్యులు బండారు రవికుమార్ మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ ఎలమంచిలి రవికుమార్ నేతృత్వంలో ఆ పార్టీ బృందం భద్రాచలం పట్టణంలోని ప్రముఖులను వైద్యులను వ్యాపారస్తులను కలిశారు.గతంలో భద్రాచలం ఏజెన్సీ మొత్తం సమగ్ర వృద్ధి చేసింది సిపిఐఎం ప్రజాప్రతినిధులైనని ఏ స్వార్థం లేకుండా నిస్వార్థంగా ప్రజాసేవ చేసేందుకే సిపిఐఎం ఎన్నికల్లో పోటీ చేస్తుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. రోజుకొక పార్టీలు మారుతున్న వారిపట్ల భద్రాచలం ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీతారాముల కల్యాణానికి తలంబ్రాలు కూడా తీసుకురాని ప్రభుత్వ పెద్దలు భద్రాచలం అభివృద్ధికి నిధులు కేటాయిస్తారంటే ఎలా నమ్మాలి అని ప్రశ్నించారు. గత పది సంవత్సరాల నుండి భద్రాచలం నియోజకవర్గం ఎంపీలుగా పనిచేస్తున్నది బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు నియోజవర్గానికి ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే ని కాబట్టే నిధులు ఇవ్వటం లేదంటున్న పొదెం వీరయ్య గతంలో సిపిఐ ఎం ఎమ్మెల్యేలు ప్రతిపక్షంలోనే ఉండి అభివృద్ధి నిధులు సాధించారన్న విషయం పోదాం వీరయ్య తెలుసుకోవాలని హితువు పలికారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి నిధుల కోసం ఎమ్మెల్యేగా మీరు ఏం పోరాటాలు చేశారో ప్రజలకు వివరించాలని కోరారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుక కారం పుల్లయ్య అసెంబ్లీకి పంపడం ద్వారా భద్రాచల సమస్యలపై పోరాడుతారని హామీ ఇచ్చారు. సున్నం రాజయ్య కుంజ బుజ్జి వంటి మహనీయుల పోరాట వారసుడిగా నిస్వార్థ రాజకీయ నాయకుడైన పుల్లయ్య ను అసెంబ్లీకి పంపడం ద్వారా భద్రాచల సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. అవకాశవాద రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పి తిరిగి భద్రాచలం గడ్డపై ఎర్రజెండాను ఎగురవేయాలని వారు కోరారు. ప్రముఖులను కలిసిన వారిలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి భీమవరపు వెంకటరెడ్డి ఎర్రంశెట్టి వెంకట రామారావు ఉన్నారు

# గంగుల కేంద్ర నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా..?

**ఏ పనికి ఎన్ని నిధులిచ్చారో తేల్చుకుందామా..?**
**రోడ్ల విస్తరణ, స్మార్ట్ సిటీ సహా కరీంనగర్ లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివే**
**ఆర్వోబీ నిధులు మావి, కొబ్బరికాయ కొట్టేది మీరా..?**
**స్మార్ట్ సిటీ నిధులు మావి, ప్రచారం మీదా..?**
**ఎంపీగా గెలిచాక పోరాటాలు చేసిన**
**నిరుద్యోగుల, విద్యార్థులు, ఉద్యోగుల, రైతులుసహా అన్ని వర్గాల గొంతుకనయ్యా**
**నన్ను అణిచివేసేందుకు నాపై 74 కేసులు పెట్టినా భయపడలే**
**మీ తీర్పు కోసం రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారు**
**బీజేపీకి అధికారమిస్తే మీ అందరి జీవితాలు మారుస్తాం**
**కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ విజప్తి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో,09 నవంబర్ (అక్షరం న్యూస్)**
ఎంపీగా గెలిపిస్తే బండి సంజయ్ కరీంనగర్ కు చేసిందేమీ లేదంటూ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కరీంనగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్రానివేనని స్పష్టం చేశారు. స్మార్ట్ సిటీ నిధులు తెచ్చిన. ఆర్వోబీ నిధులు తెచ్చిన. రోడ్లకు నిధులు తెచ్చిన. అంతెందుకు డ్రైనేజీ, టాయిలెట్లుసహా కరీంనగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటికీ కేంద్రమే నిధులిస్తోంది అని చెప్పారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ కు సవాల్ చేశారు. కమలాకర్ డేట్, టైం ఫిక్స్ చేయ్. అకౌంట్స్ తీసుకుని రా నేను ఎంపీగా గెలిచాక కరీంనగర్ అభివృద్ధికి కేంద్రం నుండి ఎన్ని నిధులు తీసుకొచ్చానో లెక్కలతో సహా వస్తా. చర్చిద్దాం. సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. తాను కేంద్రం నుండి వేల కోట్ల రూపాయల నిధులు తీసుకొస్తే, అన్నీ తానే చేసినట్లుగా గంగుల కమలాకర్ చెప్పుకోవడం సిగ్గు చేటు. అని దుయ్యబట్టారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ కొద్దిసేపటి క్రితం సప్తగిరి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా 35వ డివిజన్ లో గాజా రమేశ్ ఆధ్వర్యంలో దాదాపు 500 మంది నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీ లో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.**

నేను ఎంపీగా ఎన్నికైనంక 8 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చా. వీధి దీపాలు, డ్రైనేజీసహా కరీంనగర్ లో జరుగుతున్న అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివే. తీగలగుట్ట పల్లి ఆర్వోబీ నిధులు కేంద్రానివే. స్మార్ట్ సిటీ నిధులన్నీ కేంద్రానివే. సర్కస్ గ్రౌండ్, ఆర్ట్స్ కాలేజీ, ఉమెన్స్ కాలేజీ అభివృద్ధికి నేను నిధులు తెచ్చా. రోడ్లు, డ్రైనేజీ పనుల కు నిధులు కేంద్రమే ఇస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ నిధులు కేంద్రానివే. చివరికి వైకుంఠ ధామాల నిధులు కేంద్రానివే. నిధులు నేను తీసుకొస్తే కొబ్బరికాయ మాత్రం బీఆర్ఎస్ నేతలు కొట్టి తామే నిధులు ఖర్చు చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటు.

అంతేగాకుండా ఎంపీగా నన్ను గెలిపిస్తే ఎన్నడూ ఖాళీగా లేను. మీ కోసం పోరాటం చేసిన. నాపై ఏకంగా 74 కేసులు పెట్టారు. నా ఆస్తికోసమో, కుటుంబం కోసమే కొట్లాడలే. పేదల కోసం కొట్లాడిన. నిరుద్యోగ యువత కోసం కొట్లాడితే కేసులు పెట్టిండు. రైతుల పక్షాన ఉద్యమిస్తే కేసులు పెట్టిండు. ఒక్కసారి ఆలోచించండి. మీకోసం ఎవరైనా కొట్లాడుతున్నారా?

బీఆర్ఎస్ కు ఓట్లేసి గెలిపిస్తే, అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ వందల కోట్లు దండుకుంటున్నారు. పేదల భూములను లాక్కుంటున్నారు. బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్ లో రౌడీయిజం, గూండాగిరి ఎక్కువైంది. పేదలపై దాడులు చేస్తున్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రౌడీయిజాన్ని అంతం చేస్తా. పేదల జోలికి వచ్చే వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఉరికించి కొడతాం.

బండి సంజయ్ ది మచ్చలేని జీవితం. నేను ఏనాడైనా కబ్జాలు చేశానా? ఎన్నడైనా కమీషన్లు తీసుకున్ననా? ఎన్నడైనా తప్పుడు పనులు చేశానా? మీ తీర్పు కోసం 50 లక్షల మంది నిరుద్యోగులు చూస్తున్నరు. 40 లక్షల మంది రైతులు ఎదురు చూస్తున్నరు. లక్షలాది మంది ఉద్యోగులు చూస్తున్నరు. లక్షల మంది విద్యార్థులు చూస్తున్నరు. వాళ్ల గొంతుకనైన నన్ను గెలిపించండి. బీజేపీకి అధికారంలోకి వస్తే మీ జీవితాల్లో మార్పు తీసుకొస్తా. పేదల రాజ్యాన్ని తీసుకొస్తాం.

## పొదెం వీరయ్యకి తెలుగుదేశం సంపూర్ణ మద్దతు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 9/ అక్షరం న్యూస్ :**
రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు భద్రాచలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభిప్రాయాన్ని గౌరవిస్తూ ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పోతే వీరయ్యకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని ఆ పార్టీ నాయకులు ఎస్కే అజీమ్, కొడాలి శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం నాడు కొడాలి శ్రీనివాస్ సార్ నివాసగృహంలో జరిగిన తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోదాం వీరయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్కే అజీమ్, కొడాలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం లో భద్రాచలానికి1100 కోట్లు ప్రకటించి 11రూపాయలు ఇవ్వలేదని విమర్శించారు. భద్రాచలాన్ని భద్రాచల సీతారామచంద్రస్వామి దేవస్థానం పూర్తిగా విస్మరించారని బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ వచ్చిన భద్రాచలాన్ని అభివృద్ధి చెయ్యరని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తుందని అన్నారు. టిడిపి హయాంలో మాత్రమే భద్రాచలం అభివృద్ధి చెందిందని ఆ సమయంలో తెలుగుదేశం పార్టీలో తుమ్మల నాగేశ్వరావు మంత్రిగా బాలసాని లక్ష్మీనారాయణ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా ఉండి భద్రాచల అభివృద్ధిలో వీళ్ళ సహాయ సహకారాలు ఉన్నాయని గుర్తు చేశారు ఇప్పుడు తుమ్మల నాగేశ్వరావు బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరారని రేపు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాటి సురేష్ కుమార్ కుంచాల రాజారాం కోనేరు రాము అభినేని శ్రీనివాస్ తాళ్లూరి చిట్టిబాబు రాఘవయ్య అడుసు మల్లి జగదీష్ మేడిపల్లి మీ మల్లికార్జునరావు కోడూరి సత్యనారాయణ పరిమి సుబ్బారావు పరిమి సోమశేఖర్ చారు గుండ్ల నాగేశ్వరరావు పోటు వెంకటేశ్వరరావు దాసయ్య. బోడిపూడి కృష్ణమూర్తి బోడిపూడి శ్రీనివాస్ హరీష్ చిన్ను కొడాలి చంటి తదితరులు పాల్గొన్నారు


## బీఆర్ ఎస్‌లో చేరిన శివరాంపల్లి నాయకులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 09/ అక్షరం న్యూస్ :**
రాబోయే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని రంగారెడ్డి జిల్లా బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం శివరాంపల్లి ప్రశాంత్ నగర్ బస్తీ నుంచి వివిధ పార్టీల నుంచి టిఆర్ఎస్ పార్టీలో దాదాపుగా వందమంది నాయకులు స్థానిక శాసనసభ్యులు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సారధ్యంలో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని వివరించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చేరిన వారిలో సుధాకర్ యాదవ్, రిక్య నాయక్, సుబ్రహ్మణ్యం, ప్రమోద్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కౌన్సిలర్ ఉషారాణి

**నార్సింగి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్**




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 09/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ లో కాంగ్రెస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగిలింది. తాజాగా నార్సింగి మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఉషారాణి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇప్పటికే గండిపేట్ మండలం నుంచి ముగ్గురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరుతున్నారు. అయినా పార్టీ అధిష్టానం పట్టించుకోకపోవడంతో మరింత మంది చేరే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేల్కొని క్యాడర్ ను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందో లేదో చూడాలని రాజకీయ పండితులు అంటున్నారు. ఎన్నికలకు 20 రోజులు కూడా లేకపోవడంతో ఇలాంటి సందర్భాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ మారడం వలన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన చెందుతున్నారు.

## వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ నామినేషన్ కార్యక్రమంని విజయవంతం చేయండి




**ఖమ్మం /వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)**
వైరా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ 10-11-2023 శుక్రవారం మధ్యాహ్నం 02:00 గంటలకు నామినేషన్ దాఖలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వైరా, కొనిజర్ల, కారేపల్లి, జూలూరుపాడు, ఏనుకురు, కాంగ్రెస్‌పార్టీ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, మాలోతు రాందాస్ అభిమానులు అందరూ మధ్యాహ్నం 2: గంటల తరలివచ్చి పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నారు.

## బిజెపిఅభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేసిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 9/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి నియోజకవర్గ బి జెపి అభ్యర్థిగా వడ్డేపల్లి సుభాష్ రెడ్డి గురు వారం నామినేషన్ దాఖలు చేశారు బిజెపి పార్టీ కార్యాలయం నుండి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమాను లతో భారీ ర్యాలీ నిర్వహించారు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం బిజెపి కార్యకర్తలతో అభిమా నులతో జనసంద్రమైంది.కార్యకర్తలనృత్యా ల మధ్య డోలు కలకారుల వాయిద్యాలతో ప్రధాన రహదారి పై హోరెత్తించారు. జానప ద బృందాలతో పాటలు పాడుతూ అభి మానులు టపాకాయలు కాల్చుతూ నినా దాల మధ్య ర్యాలీ నిర్వహించారు బిజెపి పార్టీ అభ్యర్థి సుభాష్ రెడ్డి అనుచరవర్గంతో పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి అం బేద్కర్ చౌరస్తా మీదుగా పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా మున్సిఫ్ కోర్టు వ ద్దకు చేరుకున్నారు.ఎన్నికల నిబంధనలో భాగంగా100 మీటర్ల లోపు ఆంక్షలు ఉండ డంతో అక్కడి నుండి కాలినడకన బిజెపి కార్యకర్తల నాయకుల నినాదాల మధ్య ఎల్లారెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కా ర్యాలయానికీ చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రభాకర్ కు నామినేషన్ పత్రాల ను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి రాష్ట్ర నాయకులు భానాల ల క్ష్మరెడ్డి బత్తిని దేవేందర్ బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మర్రి రాంరెడ్డి. బైండ్ల పోచన్న జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి బాపురెడ్డి శ్రీ నివాస్ రెడ్డి వైస్ ఎంపీపీ నర్సింలు. జనార్ద న్ రెడ్డి హఫీస్ పటేల్ తో పాటు కార్యకర్త లు పాల్గొన్నారు డి.ఎస్.పి శ్రీనివాసులు స ర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీని వాస్ పట్టణ ఎస్ ఐ సి హెచ్ గణేష్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాల తో గట్టి బందోబస్తు నిర్వహించారు.




## ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గా జి జగదీశ్ నియామకం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 9/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి నియోజక వర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గా జగదీష్ ని యామకమైనట్లు ఎల్లారెడ్డి ఎన్నికల రిట ర్నింగ్ అధికారి ప్రభాకర్ ఒక ప్రకటనలో తె లిపారు జనరల్ అబ్జర్వర్ గా ఎల్లారెడ్డికి విచ్చేసిన ఆయనకుఎన్నికల అధికారి ప్రభా కర్ పూలబోకేను అందించి స్వాగతం పలి కారు వారివెంట అసిస్టెంట్ రిటర్నింగ్ అధి కారి సురేష్ తదితరులు ఉన్నారు

## అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యం




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 09/ అక్షరం న్యూస్ :**
అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి శ్రీ అన్నారు. మణికొండ మున్సిపాలిటీలో బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర ఏళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించమన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ కు మద్దతు ఇవ్వాలని కోరారు.

## చెరువులో చేపపిల్లల విడుదల



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 9/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామ దామర చెరువులో గురు వారం ముదిరాజ్ మత్స్య సహకార సంఘ సభ్యులు 37వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ చేప పిల్లలను నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట చేప పిల్లల ఉ త్పత్తి కేంద్రం నుండి తెచ్చినట్లు వారు తెలి పారు. కామారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికా రి వరదారెడ్డి ఆదేశాల మేరకు అచ్చంపేట చేప పిల్లల విత్తన ఉత్పత్తి కేంద్రం నుండి వీటిని తీసుకువచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భిక్కనూర్ గ్రామ ముది రాజ్ సంఘ సభ్యులు నెల్లి భాగయ్య, గోనె అంజయ్య, గోనే మహేందర్, గోనే రమేష్, గోనె పోశయ్య, గోనె కిష్టయ్య, గోనె శ్రీనివా స్, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

**50,000 మెజారిటీతో రాజేంద్రనగర్ లో గెలవబోతున్నాము.**
**బీఆర్ఎస్ పార్టీ ప్రజలందరినీ మోసం చేస్తుంది.**
**కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే తెలంగాణ అభివృద్ధి చెందింది.**




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 09/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోకల శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. వేలాది మంది నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. గురువారం కుటుంబ సభ్యులతో కలిసి మైలార్ దేవ్ పల్లి హనుమాన్ దేవాలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిరు. మైలార్ దేవ్ పల్లి, ప్రజాభవన్, దుర్గ నగర్, డైరీ ఫామ్, మీదగా డబ్బులు చప్పులు , కళాకారుల విన్యాసాల, మధ్య ర్యాలీగా ముందుకు కదిలారు. పార్టీ నాయకులు భారీ గజమాలతో తోకల శ్రీనివాస్ రెడ్డి ని స్వాగతం పలికి సత్కరించారు. ర్యాలీగా నామినేషన్ వేయడానికి బయలుదేరి వెళ్లారు. రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో విజయవంతంగా నామినేషన్ దాఖలు చేశామని తెలిపారు. అవినీతి తెలంగాణ ప్రభుత్వాన్ని, చేతగాని కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎప్పుడో మర్చిపోయారన్నారు. పదేళ్ల తెలంగాణ ప్రభుత్వ పాలనపై ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. ఈసారి ప్రజలు బీజేపీ కి పట్టం కడతారని, డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధి సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.కార్యకర్తల ఉత్సాహం తనకి ఎంతో బలాన్ని చేకూర్చిందన్నారు. ఈ రేట్టించిన ఉత్సాహంతో రాజేంద్రనగర్ లో బీజేపీ జెండా ఎగురవేసి ప్రధాన మంత్రి మోదీకి బహుమతిగా ఇస్తానన్నారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన వారికి పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కేంద్ర కమ్యునికేషన్ మంత్రి దేవు సింగ్ చౌహాన్, రాష్ట్ర, జిల్లా, మండల, మున్సిపాలిటీ, డివిజన్, నాయకులు, పాల్గొన్నారు.

## ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన సీనియర్ ఐ ఏఎస్ అధికారి కమల్ కిశోర్

### స్వాగతం పలికిన జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక..



**భద్రాద్రిజిల్లా /కొత్తగూడెం/నవంబర్ 9/అక్షరం న్యూస్ :**
కొత్తగూడెం నియోజక వర్గానికి ఎన్నికలపరిశీలకులుగా నియమితులైన సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి కమల్ కిశోర్ గురువారం రాత్రి జిల్లాకు చేరుకున్నారు. సింగరేణి విశ్రాంతి భవనానికి చేరుకున్న ఆయనకు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల మొక్కను అందించి స్వాగతం పలికారు.
జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి డా ప్రియాంకను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ శిరీష, డిఎస్పీ రెహమాన్, లైజన్ అధికారి జినుగు మరియన్న, తహసీల్దార్లు పుల్లయ్య, కృష్ణ ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంద్రకోట వెంకట శేషమాంబ జ్ఞాపకార్థం వనవాసి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 9**
వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం నందు విద్యార్థులకు కాంద్రకోట వెంకట శేషమాంబ జయంతి నీ పురస్కరించుకొని వారి జ్ఞాపకార్థం కుమార్తె డాక్టర్ సుధారాణి ( ఆర్ ఎం పి) మనవడు టీ రాజేష్ వనవాసి విద్యార్థులకు మూపై దుప్పట్లను మరియు బిస్కెట్లను పంపిణీ చేశారు. వారికి నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశలత వనవాసి కళ్యాణ్ పరిషత్ అధ్యక్షులు తాటి పాపారావు గొంది శోభన్ బాబు గొంది ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కోదండరామలయ స్వామి అనుగ్రహాన్ని పొందిన బిజెపి నాయకులు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 09,(అక్షరం న్యూస్)**
ములుగు నియోజకవర్గం బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా గంగారం మండల కేంద్రంలోని కోమట్లగూడెం గ్రామంలో శ్రీ కోదండరామ లయ స్వామి వారి దర్శించుకొని వారి అనుగ్రహాన్ని పొందిన గంగారం మండల బిజెపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ అజ్మీరా పహ్లాద్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే వెంట బిజెపి పార్టీ మండల అధ్యక్షకార్యదర్శి జనగాం వెంకటేశ్వర్లు బోనోత్ శివరాం నాయక్ ఉపాధ్యక్షుడు ఈక నరేష్ (వార్డు మెంబర్) సుర్ణపాక నరేష్ మండల కోశాధికారి బోల్లి సుధాకర్ మాజీ అధ్యక్షుడు పూజారి రవి పెనుక తిరుపతి రావు బిజే వైఎం మండల అధ్యక్షుడు కోండూరి సంతోష్ మహిళా మోర్చ అధ్యక్షురాలు పెనుక రమ శక్తి కేంద్రం ఇన్చార్జి జెజ్జరి విజయ్ బిజేవైఎం ప్రధాన కార్యదర్శి జాడి దీలీప్ ఉపాధ్యక్షుడు సోలం సంతోష్ సిద్దీజు ప్రకాష్ కార్యకర్తలు ఇర్ప భాస్కర్ బానోతు బాలు ఈసం రామ్ చరణ్ చుంచ కిరణ్ పెనుక కౌసల్య పూలమ్మ ఆలయం అర్చకులు కాసుల కృష్ణ మాచారి ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ పత్రాలతో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రసమయి

### – కొండగట్టు అంజన్న సన్నిధిలో కుటుంబ సమేతంగా పూజలు



**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 09 (అక్షరం న్యూస్)**
మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ కుటుంబ సమేతంగా కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు.వేదపండితులు ఎమ్మెల్యే రసమయిను ఆశీర్వదించి.. నామినేషన్ పత్రాలకు పూజలు చేశారు.మూడవ సారి హ్యాట్రిక్ విజయం కలగాలని వేదపండితులు దీవెనలు అందించారు.ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ అఖండ విజయాన్ని అందించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.తనకు మరొకసారి అవకాశం కల్పించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు.




**హనుమకొండ/ పరకాల / నవంబర్ 09,అక్షరం న్యూస్.**
పరకాల నియోజకవర్గంలోని ఒకేరోజు మూడు ప్రధాన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు పరకాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే , ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ నుండి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి, బిజెపి పార్టీ నుండి కాళీ ప్రసాద్ నామినేషన్ ను అతని భార్య స్వర్ణలత దాఖలు చేయడం జరిగింది. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఒకేసారిగా కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రావడంతో పార్టీ నినాదాలు చేస్తూ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.వెంటనే పోలీసులు అప్రమత్తమై ఇరువర్గ పార్టీ నాయకులను, కార్యకర్తలను చెదరగొట్టడంతో గొడవ సద్దుమణిగింది.

## ప్రజాసంక్షేమే బిజెపి లక్ష్యం....

### పరకాల పట్టణం తొమ్మిదో వార్డులో ప్రచారం చేసిన కాళీ ప్రసాద్ సతీమణి డాక్టర్ స్వర్ణలత.



**హనుమకొండ/ పరకాల / నవంబర్ 09,అక్షరం న్యూస్.**
ప్రజాసంక్షేమే బిజెపి లక్ష్యం అని పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు సతీమణి డాక్టర్ స్వర్ణలత అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని తొమ్మిదో వార్డులో డాక్టర్ స్వర్ణలత, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి సతీమణి మొలుగూరి చంద్రకళ బిజెపి గెలుపుకై 9వ వార్డులో ఇంటింటికి వెళ్లి బిజెపి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాళీ ప్రసాద్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సంధ్యారాణి, మెంతుల స్వప్న, సంఘ సరిత, గడ్డం విజయలక్ష్మి, 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, భూత అధ్యక్షులు సంఘ నరేష్, మాజీ వార్డు సభ్యులు దారుణ నారాయణదాసు, సంఘ పురుషోత్తం, పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్ కుక్కల విజయ్, ఆకుల రాంబాబు,ముత్యాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ కు సీపీఐ సంపూర్ణ మద్దతు

### సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

**కరీంనగర్ జిల్లా బ్యూరో,09 నవంబర్ (అక్షరం న్యూస్)**
కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురమల్ల శ్రీనివాస్ కు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తెలిపారు. గురువారం కరీంనగర్ నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సీపీఐ కరీంనగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం సీపీఐ నాయకులు మామిడిపల్లి హేమంత్ కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ రెండు పర్యాయాలు దేశంలో,రాష్ట్రంలో బిజెపి,బీఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలో ఉండి ప్రజలను పట్టించు కోలేదని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చి దేశ సంపదను కార్పొరేటు కంపెనీ లకు,బడా పారిశ్రామిక వేత్తలకు,ప్రైవేటు సంస్థలకు అప్పనంగా కట్టబెట్టేందుకు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని దాన్ని నిలువరించాల్సిన బాధ్యత

## బీసీలను ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్, బిఆర్ఎస్ కు లేదు..

### పరకాల నియోజకవర్గం లో బిజెపి పార్టీ గెలుస్తుంది..

### బిఆర్ఎస్ పార్టీ నీ వ్యతిరేకిస్తున్న ప్రజలు.



**హనుమకొండ/ పరకాల / నవంబర్ 09,అక్షరం న్యూస్.**
బీసీలను ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్, బిఆర్ఎస్ కు లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని బిజెపి రూరల్ కార్యాలయంలో అధ్యక్షుడు పుట్ట రవీందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం లో బిజెపి పార్టీ గెలుస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పై ప్రజలకు పూర్తిగా వ్యతిరేకత ఉందని, బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు ఉపయోగపడే విధంగా లేదని, గత ఎన్నికలలో మేనిఫెస్టో లో పెట్టిన సంక్షేమ పథకాలు ఇంతవరకు అమలు పరచలేదని ఎద్దేవ చేశారు. పరకాల ఎమ్మెల్యే పరకాలకు తీవ్ర అన్యాయం చేశారని, అమరవీరుల జిల్లా ఏర్పాటు చేయకుండా అమరవీరులను అవమానపరచాడని జిల్లా ఏర్పడే సమయంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శ్రీలంక బీచ్ లో ఎంజాయ్ చేశాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అబద్దాలతో నడుస్తుందని దానిపై ప్రజలకు ఎవరికీ నమ్మకం లేదని ఎద్దేవ చేశారు. బిజెపి రాష్ట్రంలో 55% ఉన్న బీసీ ప్రజలకు, ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ ప్రజలకు అవకాశం కల్పించిందని, తెలంగాణ ముఖ్యమంత్రి బీసీ నాయకునికి ప్రకటించడంతో రాష్ట్రంలో బిజెపికి ఓటు బ్యాంకు పెరిగిందని గుర్తు చేశారు. బిజెపి పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక పరకాల ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి తన గుండాలతో ఓటర్లను బెదిరిస్తున్నారని అన్నారు .రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడంతోనే ఉన్న సంక్షేమ పథకాలతో పాటు ఇంకా కొన్ని సంక్షేమ పథకాలు పెడతామని ఇంట్లో ఇద్దరికీ పెన్షన్ వస్తుందని చెప్పారు. పరకాలలో పూర్వ వైభవం రావాలంటే బీజేపీతోనే సాధ్యమైతుందని అవినీతి రహిత ప్రజాస్వామ్యత పాలన బిజెపి పార్టీతోనే వస్తుందని గుర్తు చేశారు. పరకాల ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళి ప్రసాద్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, హనుమకొండ జిల్లా కార్యదర్శి పరకాల రూరల్ మండలం ఇంచార్జి ఎర్రం రామన్న, వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, పరకాల మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేందర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా మెడికల్ సెల్ కన్వీనర్ కసగాని రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సభ స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే చల్లా.



**హనుమకొండ/ పరకాల / నవంబర్ 09,అక్షరం న్యూస్.**
నవంబర్ 17 వ తేదీన పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ విచ్చేయుచున్న సందర్భంగా ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని పరిశీరించిన పరకాల బి.ఆర్.యస్.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వేలాది మంది బి.ఆర్.యస్.పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని, ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బి.ఆర్.యస్. పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.
బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు.
పరకాల నియోజకవర్గం పరకాల మండలం హైబోత్ పల్లి గ్రామం నుండి పలువురిని కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్.యస్.పార్టీ లోకి ఆహ్వానించిన పరకాల బి.ఆర్.యస్.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మునిగి పోయిన నావా అని , దానిలో ఎవరు ఉండరని ,కారు జోరును ఎవరు ఆపలేరని అన్నారు. ప్రజలందరూ ఐక్యతతో బి.ఆర్.యస్. పార్టీ కి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఉన్నారు.

## కార్యకర్తల అభిప్రాయం మేరకే తన నిర్ణయం ఆధారపడి ఉంటుంది

**-కలిసికట్టుగా పనిచేస్తాం**
**-ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.**
**-సంకాపురం రాముడు నిర్ణయం మేరకే మేమంతా కూడా కలిసికట్టుగా పనిచేస్తాం**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్09/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోకలిసికట్టుగా పనిచేస్తాం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సంకాపురం రాముడు నిర్ణయం మేరకే మేమంతా కూడా కలిసికట్టుగా పనిచేస్తాం. అనంతరం కార్యకర్తల అభిప్రాయం మేరకే తన నిర్ణయం ఆధారపడి ఉంటుందని అయిజ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు సంకాపురం రాముడు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్. అబ్రహం ప్రధాన అనుచరుడైన సంకాపురం రాముడు నిర్ణయాన్ని ప్రకటించేందుకు గురువారం అయిజ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మెజార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగాలని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. అనంతరం రాముడు మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయం మేరకే తన నిర్ణయం ఆధారపడి ఉంటుందని,శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు తన అభిప్రాయాన్ని స్పష్టం చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉమేష్ గౌడ్, బద్రయ్య, శివకుమార్, మేడికొండ వెంకటేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రజలపై ఉందని,రాష్ట్రంలో నీళ్లు,నిధులు, నియామకాల పేరుతో కొట్లాడి సాధించు కున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ ధోరణితో నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాడని రానున్న ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను ఓడించడం కోసం ప్రజాస్వామ్య వాదులు, లౌకిక శక్తులు ఏకమై పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పొత్తుల్లో భాగంగా కరీంనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పురమల్ల శ్రీనివాస్ గెలుపు కోసం సీపీఐ శ్రేణులు పనిచేయాలని వెంకటస్వామి పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ కరీంనగర్ నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,నగర్ సహాయ కార్యదర్శులు పైడిపల్లి రాజు,కిన్నెర మల్లవ్వ, ఏ.ఐ.ఎస్. ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి,నగర కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు,కొట్టే అంజలి,గామినేని సత్యం,నునవాత్ శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్, నందికొండ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు







హనుమకొండ/ పరకాల / నవంబర్ 09,అక్షరం న్యూస్.పరకాల నియోజకవర్గం లోని ఒకేరోజు మూడు ప్రధాన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు పరకాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే , ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి, కాంగ్రెస్ నుండి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి, బిజెపి పార్టీ నుండి కాళీ ప్రసాద్ నామినేషన్ ను అతని భార్య స్వర్ణలత దాఖలు చేయడం జరిగింది. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఒకేసారిగా కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రావడంతో పార్టీనినాదాలు చేస్తూ ఉద్రిక్తతపరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే పోలీసులు అప్రమత్తమైఇరువర్గ పార్టీనాయకులను,కార్యకర్తలను చెదరగొట్టడంతో గొడవ సద్దుమణిగింది.

## ప్రజాసంక్షేమే బిజెపి లక్ష్యం....

**పరకాల పట్టణం తొమ్మిదో వార్డులో ప్రచారం చేసిన కాళీ ప్రసాద్ సతీమణి డాక్టర్ స్వర్ణలత**



హనుమకొండ/ పరకాల / నవంబర్ 09,అక్షరం న్యూస్.

ప్రజాసంక్షేమే బిజెపి లక్ష్యం అని పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు సతీమణి డాక్టర్ స్వర్ణలత అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని తొమ్మిదో వార్డులో డాక్టర్ స్వర్ణలత, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి సతీమణి మొలుగూరి చంద్రకళ బిజెపి గెలుపుకై 9వ వార్డులో ఇంటింటికి వెళ్లి బిజెపి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాళీ ప్రసాద్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సంధ్యారాణి, మెంతుల స్వప్న, సంఘ సరిత, గడ్డం విజయలక్ష్మి, 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, భూత అధ్యక్షులు సంఘ నరేష్, మాజీ వార్డు సభ్యులు దారుణ నారాయణదాసు, సంఘ పురుషోత్తం, పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్ కుక్కల విజయ్, ఆకుల రాంబాబు,ముత్యాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతర పార్టీల నుండి బిజెపి లో భారీగా చేరికలు



హనుమకొండ/ఆత్మకూరు నవంబర్ 09,(అక్షరం న్యూస్).

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలోని 40 మంది మైనార్టీలు బిజెపి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం అద్వర్యంలో పార్టీ లో చేరారు. రాష్ట్ర నాయకులు మంద ఐలయ్య,వంగాల సమ్మిరెడ్డి, కన్నెబోయిన రాజయ్య యాదవ్ వారిని పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొమ్ము ఒకరిది అయితే సోకు మరోకరుది అను చందాన ఉంది బీఆర్ఎస్ ప్రభుత్వం తీరు, ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు,మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, నర్సరీలు అభివృద్ధి పరుస్తుంది, కానీ రాష్ట్ర ప్రభుత్వం తాము నిధులు ఇచ్చినట్టుగా గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. బీసీ ముఖ్యమంత్రి పరకాల లో బిసి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటించిన అనంతరం ప్రజల్లో బిజెపికి ప్రజాదరణ వస్తుందని అన్నారు. పరకాలలో బీజేపీకి పూర్వవైభవం రాబోతుందని పరకాల గడ్డపై కాషాయ జెండా ఎగురెస్తామని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి లో చేరిన వారిలో మైనార్టీ నాయకుడు ఎండి నజీర్ , షేక్ ఖాసిం, దాదమీయ, వలి, హుస్సేన్, ఇమామ్,కరిం బాసు , తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు గుల్లపల్లి వెంకన్న, మాజీ మండల కార్యదర్శి బొల్లోపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనే విషయంపై తెలంగాణ అంబెడ్కర్ సంఘం కసరత్తు - ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్ నాథ్

కరీంనగర్ జిల్లా బ్యూరో,09 నవంబర్ (అక్షరం న్యూస్)

తెలంగాణ అంబేద్కర్ సంఘం ఏ పార్టీకి మద్దతు విషయం లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ ఏ పార్టీకి మద్దతు అనే విషయం రాష్ట్ర కమిటీ నిర్ణయిస్తుందని కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఉమ్మడి జిల్లా కమిటీ మరియు నాలుగు జిల్లాల ఉమ్మడి జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల కమిటీలు తొందరపడి ఏ పార్టీకి మద్దతు ఇవ్వవద్దని రాష్ట్ర కమిటీ ఆదేశాలు జారీ చేసింది అందులో భాగంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జగిత్యాల సిరిసిల్ల పెద్దపల్లి కరీంనగర్ జిల్లాల కార్యవర్గాలను పిలిచి అందరి అభిప్రాయం తీసుకొని కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఏ పార్టీకి మద్దతు తెలియజేయాలని విషయాన్ని రాష్ట్ర కమిటీకి, రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల శ్రీహరి అన్నారు మీ అభిప్రాయం తెలియజేయాలని రాష్ట్రంలో ఉన్నటువంటి రాష్ట్ర కార్యవర్గం కూడా ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనే విషయంపై కసరత్తు చేస్తుందని రాష్ట్ర కమిటీ నిర్ణయించేంతవరకు ఎవరు కూడా ఏ పార్టీకి మద్దతు తెలియజేయారాదని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ వారంలో రాష్ట్ర కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేసి ఏ పార్టీకి మద్దతు ఇవ్వల్లో తిరిగి ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఆదేశాలను కరీంనగర్ ఉమ్మడి జిల్లా మరియు నాలుగు జిల్లాలు అధ్యక్షులు కార్యవర్గం,పాటిస్తూ తెలంగాణ అంబేద్కర్ సంఘం ఏ పార్టీకి మద్దతు ఇచ్చే విషయం ప్రకటిస్తుందని కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్నాథ్ నాలుగు జిల్లా కమిటీల కు సూచించడం జరిగింది.

## గాండ్ల కులానికి ప్రభుత్వ పథకాలు అందించే వారికే మా మద్దతు

**తెలంగాణ రాష్ట్ర గాండ్ల కుల వృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జక్కం మారుతి.**

జ్యోతి నగర్ నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మావి పిడికెడు ఓట్లే కావచ్చు ఈ పిడికెడు ఓట్లతో గెలుపు ఓటములు తారుమారు అవుతుంది అని గాండ్ల కుల నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జక్క మారుతి అన్నారు అనాదిగా సాంప్రదాయ బద్ధంగా నూనె విత్తనాల నుండి ఎద్దుగాను గలచే నూనెతీయు కులవృత్తి కుటీర పరిశ్రమ దారులమైన గాండ్లకులస్తులం. నువ్వులు వేరుశనగ కొబ్బరి ఇత్యాది విత్తనాలనుండి నూనె తీసి స్వచ్ఛమైన నూనెలతో సేవలందించిన గాండ్లకులస్తులం మాకంటూ మా కులానికి చెందిన ఓ మంత్రి గాని, ఓ ఎమ్మెల్యే గాని, కనీసం ప్రభుత్వ ఉన్నత అధికారి అంటూ లేనందున మాకు ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రతిఫలాలు అందడం లేదు. రా బట్టుకోవడానికి ప్రభుత్వాన్ని కోరిన పట్టించుకునే వారు లేరు గౌరవ ముఖ్యమంత్రి గార్లకు సంబంధిత మంత్రులకు విజ్ఞప్తులు చేశాము కాని కనీస స్పందన లేదు మా కుల సంఘాల ప్రతినిధులు సంబంధిత గౌరవ శాసనసభ్యుల ద్వారా శాసనసభలో ఈ విషయాలను సభాముఖంగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని మా గాండ్ల కులానికి కార్పొరేషన్ మరియు కులవృత్తితో జీవనాధారం పొందుతున్న గాండ్ల కులస్తులకు విద్యుత్ బిల్లులో రాయితీల గురించి వారితో శాసనసభ ద్వారా ఈ సదుపాయాలు కల్పించగలరని కోరి ఉన్నాము .ఈ విషయాల్లో వారి నుండి ఎలాంటి స్పందనలు రాలేదు. మేము కూడా కులవృత్తిదారులమే మేము ఇప్పటినుంచి కులవృత్తిదారులను కాదు అనాదిగా కులవృత్తి పరంగా ఎద్దు గానుగులచే నూనె విత్తనాల నుంచి నూనె తీయు కుటీర పరిశ్రమ దారులం. పూర్వకాలంలో ఇతర ఏ ఇంధనాల నూనెలు లేని కాలములో మా గానుగ నూనెల ద్వారా దీపాలు ,కాగడాలు వెలిగించి అంధకారాలను పారదోలి వెలుగులు పంచి ఆరోగ్యాలు అందించిన గాండ్లకుల స్థలం. నూనె ల ప్రవేశంతో నేడు బలవంతంగా అంధకారంలోకి నెట్టి వేయబడ్డాముమారుతున్న క్రమంలో నూనె తీయు మర మిల్లుల ప్రవేశంతో నేడు మా కుల వృత్తి నశించి ఆర్థికంగా నష్టపోయి రాజకీయంగా విద్యాపరంగా సామాజికంగా అన్ని రంగాలలో చిట్టచివరిలో ఉన్నాము ఇతర సామాజిక వర్గాలైన యాదవులకు గొల్ల కురుమలకు మంత్రులు ఉన్నారు వారికి ప్రభుత్వ పరంగా బర్రెలు గొర్రెలు చేప పిల్లలు మేకల మండీలకు స్థలాలు ఇలా అందిస్తున్నారు గౌడ సామాజిక వర్గానికి మంత్రులు ఉన్నారు వారికి వారి కొరకు కులవృత్తుల పోషణకు ఈత తాటి కల్లుల అమ్మకాలకు నిరా షాపులు ఏర్పాట్లు గావించి ప్రోత్సహిస్తున్నారు వారికి మద్యం షాపులు కేటాయింపులు మరియు బీమా సౌకర్యాలు కల్పించి ఆదుకుంటున్నారు పలుకుబడి కలిగిన ఇతర సామాజిక వర్గాల వారు పద్మశాలీలు పద్మశాలీలకు కులవృత్తి అయిన చేనేతమ్మగాలకు రాయితీల ఆర్థిక సహాయం వారి ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు మరియు రజకులకు నాయి బ్రాహ్మణులకు వారి కులవృత్తులలో విద్యుత్ వినియోగంలో రాయితీలు కులవృత్తుల పరికరాలకు రాయితీలతో కూడిన ఆర్థిక సహాయం అందిస్తున్నారు అలాగే దళిత బంధు పథకం కులవృత్తులకు లక్ష రూపాయల సహాయం మైనారిటీలకు లక్ష అందిస్తున్నారు క్రిస్టియన్లకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు ఇలా చెప్పుకుంటూ వెళితే ప్రభుత్వం వారు అందిస్తున్నట్లు చెప్పబడుతున్న సహాయ ల జాబితా శాంతాడు అంత పొడుగు అవుతుంది పై వారికి ప్రభుత్వం అందిస్తున్న క్రమంలో కార్యాలయంలో రిజిస్టర్ పోస్టు ద్వారా విజ్ఞప్తులు అందించిన ప్రభుత్వ నుండి మాకు ఎలాంటి సహకారాలు అందలేదు వెనుకబడిన తరగతులకు చెందిన మేము గాండ్లకుల దారులను ఏ ఆధారం లేని మా గాండ్ల కులస్తులకు ప్రభుత్వ పరంగా లభించే సదుపాయాలను అందించుటకు మాకు ఎవరు హామీ ఇస్తారు వారికి రేపు జరగనున్న శాసనసభ ఎన్నికలలో సహకరించాలని రాష్ట్ర సంఘాల నిర్ణయాలను అనుసరించి మాకు సహకరించేవారికి మా మద్దతు తెలుపనున్నామని తెలంగాణ రాష్ట్ర గాండ్ల కుల వృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జక్కం మారుతి పత్రికా ప్రకటనను తెలియపరిచారు. గాండ్లకుల హక్కుల సాధన కోసం సంఘాలకు, పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## పద్మశాలి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఉషమ్మ



కొడకండ్ల,నవంబర్09(అక్షరం న్యూస్):

జనగాం జిల్లా,కొడకండ్ల మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో ఏర్పాటు చేసిన పద్మశాలి ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషదయాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడప గడపకు తీసుకువెళ్లి దయన్నకు భారీ మెజార్టీ వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పద్మశాలి నాయకులు,మహిళ నాయకులు, మండల ప్రజాప్రతినిధులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన తహసిల్దార్ అనంత రామకృష్ణ




భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 9౹ మావోయిస్టుల ప్రాబల్య ప్రాంతమైన తిప్పాపురం పోలింగ్ కేంద్రాన్ని గురువారం నాడు తహసిల్దార్ అనంత రామకృష్ణ డిప్యూటీ తహసిల్దార్ భరణి బాబు సందర్శించారు. అత్యంత సమస్యాత్మకమైన ప్రాంతం కావడంతో ముందస్తుగా పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి పోలింగ్ కు అవస రమైన సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. మావోయిస్టుల ప్రాబల్య ప్రాం తాలైన ఎర్రంపాడు చెన్నాపురం గోరుగొండ బత్తినపల్లి తిప్పాపురం రాళ్లాపురం ఉయ్యాల మడుగు వంటి అత్యంత సమస్యత్మకమైన మావోయిస్టుల ప్రాబల్యం గల గ్రామాల నుండి గిరిజనులు కాలినడకన నడిచి వచ్చి తిప్పాపురం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించు కొంటారు. సమస్యత్మకమైన పోలింగ్ కేంద్రంకావడంతో గట్టి భద్రతను కూడా ఏర్పాటుచేయడంజరుగుతుందని అన్నారు.

## విజయోత్సవ శోభాయాత్రను తలపించిన కోరుకంటి నామినేషన్ ర్యాలీ...

- జనం...జనం... ప్రభంజనం..
- వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు.
- గులాబీ మయమైన ప్రధాన రహదారులు.




గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 9/ అక్షరం న్యూస్‌బీ

తన నామినేషన్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి కోరుకంటి చందర్ గురువారం నిర్వహించిన ర్యాలీ విజయోత్సవ శోభాయాత్రను తలపించింది. తిలక్ నగర్ డౌన్ లోని ఆయన ఇంటి నుండి మొదలుకొని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం, లక్ష్మీనగర్, ఖని ప్రధాన చౌరస్తా, మున్సిపల్ టి జంక్షన్ వరకు ప్రధాన రహదారులన్నీ రెప రెపలాడుతున్న జెండాలతో గులాబీ మయమయ్యాయి. చౌరస్తా నుండి ఎటుచూసినా నలువైపులా కనుచూపుమేర కార్యకర్తలు, జనంతో కిక్కిరిసిపో యాయి. ముందుగా తన నామినేషన్ ను పురస్కరించుకొని స్టేడియం పక్కనున్న జయదుర్గా దేవి ఆలయంలో రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, స్నేహలత దంపతులతోపాటు జనగామలోని త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, సుందిల్లలోని శ్రీ లక్ష్మీ నరసింహ దేవాలయం, గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయం, ప్రాంగణంలోని శివాలయం, అయ్యప్ప దేవాలయం, పవర్ హౌజ్ కాలనీలోని కాశీ విశ్వేశ్వరాలయం, 37వ డివిజన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాలలో చందర్ ప్రత్యేక పూజలు చేసారు. తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకున్నారు. తిలక్ నగర్ డౌన్ లోని తన ఇంటి నుండి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, మహిళలు, అభిమానులు వెంటరాగా, డప్పులు, బ్యాండు మేళాలు, మంగళ వాయిద్యాలు, ఒగ్గడోలు బృందాలు, బతుకమ్మలు, మహిళల కోలాట నృత్యాలు, రామక్కపాటకు లయబద్ధంగా నృత్యం చేస్తున్న కళాకారులు, యువకులతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు ప్రత్యేక వాహనంలో ర్యాలీగా తరలివెళ్లారు. దారి పొడుగునా..అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో, పూలు చల్లుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభా వేదికపై హిందూ పురోహితులు, ముస్లిం మౌల్వీలు, క్రైస్తవ ఫాస్టర్ లు చందర్ కి దైవ ఆశీర్వచనాలు అందజేశారు. సభకు హాజరైన ప్రజలనుద్దేశించి ప్రసంగించిన అనంతరం ఆయన చౌరస్తాలోని అమర వీరుల స్తూపానికి నివాళులర్పించారు. గాంధీ విగ్రహానికి, మున్సిపల్ టి జంక్షన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఎన్టిపిసి టిటిఎస్ లోని నామినేషన్ కేంద్రానికి తరలివెళ్లారు. మొత్తానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ నామినేషన్ ర్యాలీ విజయోత్సవ శోభా యాత్రను తలపించింది.

## అవినీతి లో బీఆర్ఎస్ నెంబర్ వన్ -బిజెపి పరకాల అభ్యర్థి డా.పగడాల కాళీ ప్రసాదరావు

హనుమకొండ/అత్మకూర్ నవంబర్ 09, (అక్షరం న్యూస్)

గురువారం నియోజకవర్గంలోని, ఆత్మకూరు కేంద్రంతో పాటు మండలంలోని తిరుమలగిరి, కామారం, గుడెప్పాడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను ఉద్దేశించి పరకాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు. మాట్లాడుతూ బీసీ బిడ్డగా పరకాల నుంచి ఎన్నికల బరిలో దిగానని ప్రజా సేవే లక్ష్యంగా ముందుకోచ్చానని అందరూ ఆశీర్వదించాలని కోరారు.

సీఎం కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చెయ్యలే, మళ్లీ దళిత బంధు పేరు చెప్పి మోసం చేశాడని మండిపడ్డారు . తెలంగాణ బిడ్డలు ఆకలినైనా సంపుకుంటారు కానీ ఆత్మగౌరవాన్ని మాత్రం అమ్ముకోరని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లకు దమ్ము ధైర్యం వుంటే బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించాలన్నారు.బిజెపి అధికారంలోకి రాగానే ఒక్క ఇంట్లో ఇద్దరికీ పింఛన్ ఇచ్చే బాధ్యత భారతీయ జనతా పార్టీ తీసుకుంటుంది. రాష్ట్రంలో ఎలక్షన్ల పండుగ వచ్చింది రాష్ట్రంలో కెసిఆర్ పాలనను అంతమొందించడానికి నవంబర్ 30న ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పాలని అలాగే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు ఇరుసడ్ల సదానందం, ఉప్పు గళ్ళ శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న ఎంపీటీసీ చింతపంటి సత్యం...

**- దశదినకర్మలకు 50 కేజీల బియ్యం వితరణ..**




భద్రాద్రికొత్తగూడెం, పినపాక, నవంబర్ 09(అక్షరంన్యూస్) : మండలంలోని తోగ్గూడెం పంచాయతీ గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన చిర్ర సుగుణమ్మ (55) కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు చింతపంటి సత్యం మృతురాలి కుటుంబానికి దశదినకర్మలకు గాను 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో జలగం రాములు,కొంపెల్లి మల్లేష్, చిర్రా రాములు ,కొత్త దామోదర్, జలగం లింగయ్య, వంగ బుచ్చి రెడ్డి,భూపతి యాదగిరి,కొంపెల్లి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రజలే నాకు సర్వస్వం... ప్రజలే నా కుటుంబసభ్యులు..

- నా చివరి శ్వాసవరకు రామగుండం ప్రజలకు సేవ చెస్తా.
- నా జీవితం ప్రజలకే అకింతమిస్తున్నా.
- కొడుకులుగా బిడ్డలా భావించి నన్ను ఆశీర్వాదించండి.
- రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.

గోదావరిఖనిప్రతినిధి/ పెద్దపల్లి/నవంబర్9/అక్షరం న్యూస్

రామగుండం ప్రజలే నాకు సర్వస్వం... ప్రజలే నా కుటుంబసభ్యులని రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నామినేషన్ సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ నివాసంలో ఎమ్మెల్యే తమ తల్లి లక్ష్మి ఆశీస్సులు తీసుకుని వెలాది మంది బీ.ఆర్.ఎస్ శ్రేణులు ప్రజలు అభిమానులతో నామినేషన్ మహోత్సవాని ర్యాలీ బయలు దేరారు. ఈ సందర్భంగా గోదావరిఖని జవహర్‌లాల్ స్టేడియంలో నామినేషన్ మహోత్సవం అశీర్వాద సభలో ఎమ్మెల్యే తో పాటుగా రాష్ట్ర పోలీసు హౌజింగ్ చైర్మన్ కోలేటి దామ్మెదర్ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు కౌశిక హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నా జీవితం ప్రజలకే అకింతమిస్తున్నాని నా చివరి శ్వాస ఉన్నంత వరకు రామగుండం ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు. 2018లో స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యే బరిలో నిలిచిన తనకు సహాయ సహకారాలు అందించి, సంపూర్ణ మద్దతు తెలిపి 26 వేల మెజారిటీతో గెలిపించారని, ఈ ప్రాంత ప్రజలు తనను కష్టకాలంలో కడుపులో పెట్టుకొని సంజీవని ఇచ్చి కాపాడారని, వారి రుణం తీర్చుకునేందుకే నియోజకవర్గంలో మెడికల్ కళాశాలతో పాటు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానన్నారు. 2014లో రాష్ట్రం సిద్ధించాక ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్న క్రమంలో ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తున్న తరుణంలో ఇక్కడి పరిస్థితులను వివరించి, తనను ఒప్పించి మెప్పించి, జిల్లా కేంద్రం కాకపోయినా మెడికల్ కళాశాలను తీసుకురాగలిగానన్నారు. రామగుండం నియోజకవర్గంలోని కార్మిక, కర్షక, సకల వర్గాల ప్రజల



సంక్షేమం కోసం, ప్రతిక్షణం ప్రజాహితం కోసమే పనిచేశానన్నారు. కరోనా వంటి పరిస్థితుల్లోనూ కష్టాల్లో, ఇబ్బందుల్లో ఉన్నవారికి ఆసరాగా, అండగా నిలిచానన్నారు. రోజులో దాదాపు 16 నుండి 18 గంటలు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే వెచ్చించానన్నారు. తన జీవితం ఈ ప్రజలకే అంకితమని, తన చివరి శ్వాస ఉన్నంతవరకు ప్రజాసేవలోనే ఉంటానన్నారు. ముంపుకు గురవుతున్న లోతట్టు ప్రాంతాల రక్షణ కోసం గోదావరి నదికి కరకట్టను నిర్మించాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ఇంజనీరింగ్ కళాశాల, మైనింగ్ పాలిటెక్నిక్, ఐటి, ఇండస్ట్రియల్ పార్కుల నిర్మాణం, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, ఎస్సీ, బీసీ స్టడీ సర్కిల్స్, అంబేద్కర్, మహిళా స్వశక్తి భవనాలు, పార్కులు, క్రీడా ప్రాంగణాలు వంటి మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని, మౌలిక వసతులను కల్పించాల్సి ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనకు మరోమారు కేసీఆర్ గొప్ప అవకాశమిచ్చారని ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్షయని, బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రాగానే 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఐదు లక్షల కేసీఆర్ బీమా పథకం, రేషన్ కార్డు పై సన్న బియ్యం, అర్హులైన మహిళలకు నెలనెలా 3వేల రూపాయల జీవనభృతి అందించే సౌభాగ్య లక్ష్మి వంటి ఎన్నో సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పెట్టారని, అవన్నీ అమలు కావడం కోసం ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో రామగుండంలో గులాబీ జెండా ఎగర వెయ్యాలని, భారీ మెజారిటీతో గెలిపించి తనకు మరో మారు ఎమ్మెల్యేగా సేవ చేసే అదృష్టాన్ని కలిగించాలని, కెసిఆర్ గారిని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కొడుకులగా బిడ్డలా భావించి నన్ను ఆశీర్వాదించాలని నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తు కు ఓట్లు వేసి దివించాలన్నారు. ఈ కార్యక్రమం లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి మండల ఎంపీపీ దుర్గం విజయ కార్పోరేటర్లు పెంట రాజేష్ ఇంజపురి పులిందర్ రమణ రెడ్డి కుమ్మరి శ్రీనివాస్ అడ్డాల స్వరూప రామస్వామి కల్వచర్ల కృష్ణ వేణి భూమయ్య అడ్డాల గట్టయ్య పాముకుంట్ల భాస్కర్ జనగామ కవిత సరోజినీ బోడ్డు రజిత రాకం లత దామ్మెదర్ సాగంటి శంకర్ దొంత శ్రీనివాస్ కొమ్ము వేణు గోపాల్ జంజర్ల మౌనిక జె.వి.రాజు బాదె అంజలి గాధం విజయ నందు దూబాసి లలిత మల్లేశ్ బాల రాజ్ కుమార్ పొన్నం విద్యధరని స్వరూప జలపతి జంగపల్లి సరోజిని కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్ తస్నం భాను రఫీక్ జహిద్ పాషా చెరుకు బుచ్చిరెడ్డి వైస్ ఎంపీపీలు ఎర్రం స్వామి మట్ట లక్ష్మి బీ.ఆర్.ఎస్ పార్టీ అధికార ప్రతినిధులు పట్టణ అధ్యక్షులు నాయకులు గోపు అయులయ్య యాదవ్ జిమ్మి బాబు పి.టి.స్వామి నడిపెల్లి మురలీధర్ రావు తోడేటీ శంకర్ గౌడ్ కాల్వ శ్రీనివాస్ గంగ శ్రీనివాస్ నీల గణేష్ తాళ్ల రాజయ్య కలువల సంజీవ్ పొన్నం లక్ష్మన్ తానిపర్తి గోపాలరావు మాదాసు రామమూర్తి తిరుపతి నాయక్ ఇంజపురి నవీన్ కుమార్ చెలకలపల్లి శ్రీనివాస్ అచ్చే వేణు గమముక్కుల తిరుపతి బోడ్డుపల్లి శ్రీనివాస్ మేడి సదానందం మండ రమేష్ చల్లా రవీందర్ రెడ్డి పర్లపల్లి రవి అమరేందర్ తోట వేణు నారాయణ దాసు మారుతి దొమ్మేటి వాసు సింహంచలం రత్నాకర్ జక్కుల తిరుపతి పిల్లి రమేష్ తిమ్మెతి బాలసాని స్వామి గౌడ్ ఇరుగురాళ్ల శ్రావన్ మేకల అబ్బాస్ భూరుగు వంశీకృష్ణ జిట్టవెన ప్రశాంత్ అనుముల కళావతి విజయ చంద్రశేఖర్ స్వాతి శాంతలక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కోరుకంటి

గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి నవంబర్ 9 అక్షరం న్యూస్:

రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కోరుకంటి చందర్ గురువారం ఎన్టిపిసి టిటిఎస్ లోని నామినేషన్ కేంద్రంలో రామగుండం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి,జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి తన నామినేషన్ పత్రాలను అందజేశారు.ఆయన వెంట ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ భాను ప్రసాద రావు,రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్,పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయా రెడ్డి,నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ ఉన్నారు.

- విజయోత్సవ శోభాయాత్రను తలపించిన కోరుకంటి నామినేషన్ ర్యాలీ
- జనం...జనం... ప్రభంజనం
- వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు
- గులాబీ మయమైన ప్రధాన రహదారులు

తన నామినేషన్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి కోరుకంటి చందర్ గురువారం నిర్వహించిన ర్యాలీ విజయోత్సవ శోభాయాత్రను తలపించింది. తిలక్ నగర్ డౌన్ లోని ఆయన ఇంటి నుండి మొదలుకొని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం, లక్ష్మీనగర్, ఖని ప్రధాన చౌరస్తా, మున్సిపల్ టి జంక్షన్ వరకు ప్రధాన రహదారులన్నీ రెప రెపలాడుతున్న జెండాలతో గులాబీ మయమయ్యాయి. చౌరస్తా నుండి




ఎటుచూసినా నలువైపులా కనుచూపుమేర కార్యకర్తలు, జనంతో కిక్కిరిసిపోయాయి. ముందుగా తన నామినేషన్ ను పురస్కరించుకొని స్టేడియం పక్కనున్న జయదుర్గా దేవి ఆలయంలో రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, స్నేహలత దంపతులతోపాటు జనగామలోని త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, సుందిల్లలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయం, ప్రాంగణంలోని శివాలయం, అయ్యప్ప దేవాలయం, పవర్ హౌజ్ కాలనీలోని కాశీ విశ్వేశ్వరాలయం, 37వ డివిజన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాలలో చందర్ గారు ప్రత్యేక పూజలు చేసారు. తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకున్నారు. తిలక్ నగర్ డౌన్ లోని తన ఇంటి నుండి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, మహిళలు, అభిమానులు వెంటరాగా, డప్పులు, బ్యాండు మేళాలు, మంగళ వాయిద్యాలు, ఒగ్గడోలు బృందాలు, బతుకమ్మలు, మహిళల కోలాట నృత్యాలు, రామక్కపాటకు లయబద్ధంగా నృత్యం చేస్తున్న కళాకారులు, యువకులతో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభకు ప్రత్యేక వాహనంలో ర్యాలీగా తరలివెళ్లారు. దారి పొడుగునా..అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో, పూలు చల్లుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్టేడియం గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన నామినేషన్ మహోత్సవ ఆశీర్వాద సభా వేదికపై హిందూ పురోహితులు, ముస్లిం మౌల్వీలు, క్రైస్తవ ఫాస్టర్ లు చందర్ గారికి దైవ ఆశీర్వచనాలు అందజేశారు. సభకు హాజరైన ప్రజలనుద్దేశించి ప్రసంగించిన అనంతరం ఆయన చౌరస్తాలోని అమర వీరుల స్థూపానికి నివాళులర్పించారు. గాంధీ విగ్రహానికి, మున్సిపల్ టి జంక్షన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఎన్టిపిసి టిటిఎస్ లోని నామినేషన్ కేంద్రానికి తరలివెళ్లారు. మొత్తానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ గారి నామినేషన్ ర్యాలీ విజయోత్సవ శోభా యాత్రను తలపించింది.

## కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్



- వివిధ గ్రామాలలో ర్యాలీ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు
- ప్రజా భద్రత ఓటు హక్కు వినియోగించుకొనుటకై
- ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ పూర్తి భరోసా
- పౌరుని ఓటుహక్కుకు భంగం కలుగకుండా
- ప్రజలకు మేమున్నామంటూ అవగాహన
- ఐటిబిపి ర్యాలీ

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్09/అక్షరం న్యూస్:-మండల పరిధిలో కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్ వివిధ గ్రామాలలో ర్యాలీ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు. ప్రజా భద్రత ఓటు హక్కు వినియోగించుకొనుటకై ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ పూర్తి భరోసా. పౌరుని ఓటుహక్కుకు భంగం కలుగకుండా. ప్రజలకు మేమున్నామంటూ అవగాహన ఐటిబిపి ర్యాలీ అనంతరం అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర భద్రతా బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. శాంతినగర్ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో గురువారం అయిజ మండల కేంద్రంలో తోత్తినొని దొడ్డి,మూగొనుపల్లి మరియు భూమిపురం గ్రామలలో ప్రధాన రహదారులు ర్యాలీ నిర్వహించారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్ర భద్రతా బల గాలను మోహరించామని సీఐ శివశంకర్ తెలిపారు. మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను మోహరించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించా లని సీఐ కోరారు. అనంతరం ఓటు హక్కు కలిగివున్న ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు కలిగించుకొని పూర్తిస్థాయిలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కుకు భంగం కలుగకుండా వినియోగించుకునేందుకు ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ టీమ్ అండగా అయిజ ఎస్సై నరేష్ కుమార్ ఉంటుందన్నారు.కార్యక్రమంలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నార




## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయుడు నామినేషన్

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్09/అక్షరం న్యూస్:-మండల పరిధిలో అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయుడు నామినేషన్ చేశారు.నామినేషన్ కార్యక్రమం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, అలంపూర్ బీఅర్ఎస్ యువజన నాయకులు అర్. కిషోర్ ఉన్నారు అనంతరం గురువారం నా శ్రీ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమర్పించిన విజయుడు. బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు,ప్రజాప్రతినిధులు,యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు హాస్పిటల్ ప్రారంభోత్సవం..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇల్లందులో గురువారం ఆస్పత్రికి ప్రారంభోత్సవం చేశారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో నెలకొల్పిన శ్రీనివాస పిల్లల ఆస్పత్రిని ఎంపీ రవిచంద్ర స్థానిక ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్, మహబూబాబాద్ జెడ్పీ ఛైర్ పర్సన్ అంగోతు బింధు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ జానీపాషా లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

# వేములవాడ రెపరెపలాడిన గులాబి జెండా...!

- నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి 'చెల్మెడ'
- భారీ ఎత్తున బీఆర్ఎస్ ర్యాలీ
- గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి
- చెల్మెడ లక్ష్మీ నరసింహారావు

రాజన్న సిరిసిల్ల వేములవాడ, నవంబర్ - 09 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం గురువారం గులాబిమయమైంది. ఈ సందర్భంగా

వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసింహారావు గురువారం రాజరాజేశ్వర స్వామి అనుగ్రహం పొందిన తదుపరి నామినేషన్ వేశారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద నుండి రాజన్న

ఆలయం మీదుగా తెలంగాణ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వేములవాడ పట్టణంతో పాటు వేములవాడ అర్బన్, రూరల్, కథలపూర్, మేడిపల్లి, భీమారం, రుద్రంగి, చందుర్తి, కోనరావుపేట మండలాల నుండి సుమారు 20వేల మంది గులాబీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రధాన రహదారిలోని అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ చౌక్ వద్ద వేలాదిగా తరలివచ్చిన గులాబీ సైన్యం సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి



చల్మెడ భావోద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఈ గులాబీ సైన్యాన్ని చూస్తే మాటలు రావడం లేదని, ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన అన్నదమ్ములకు, యువకులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాబోయే 20 రోజుల్లో గులాబీ సైనికులందరూ కష్టపడి పని చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ పార్టీ కుటుంబ సభ్యులను చూస్తుంటే గెలుపు పక్క అనిపిస్తుందని, సైనికులందరూ కష్టపడి, ఎవరికి బయపడకుండా, ప్రలోభాలకు లొంగకుండా దైర్యంగా పని చేయాలని, కష్టపడి పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను కడుపులో పెట్టి కాపాడుదుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ సైన్యాన్ని చూస్తే గెలుపు పక్క అనిపిస్తుందని, ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త వచ్చే 20రోజులు ఎవరి గ్రామాల్లో వారే ఉంటూ ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు తెలంగాణ ఎట్లా ఉండే ఇప్పుడు ఎట్లా ఉందనే విషయాలను ప్రజలకు, వివరించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ చేసిన నష్టాన్ని, తెలంగాణపై చేసిన ద్రోహన్నీ ప్రజలకు అర్థం చేయించి, కాంగ్రెస్ నాయకులను ఓడించడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి,జడ్పీటీసీలు మ్యాకల రవి, ఏషా వాణి-తిరుపతి, నాగం భూమయ్య, గట్ల మీనయ్య, ఎంపీపీలు బూర వజ్రమ్మ-బాబు, బండ మల్లేశం యాదవ్, చంద్రయ్య గౌడ్, లావణ్య-రమేష్, రేవతి-గణేష్, స్వరూప-మహేష్, ఉమా-రత్నాకర్ రావులతో పాటు ఆయా మండలాల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సుమారు 20వేల మంది పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..



- హాజరుకానున్న తమ్మినేని వీరభద్రం, బి.వెంకట్
- సిపిఐ(ఎం) వైరా అభ్యర్థి భూక్యా వీరభద్రం..

ఖమ్మం /వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

సిపిఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, వామపక్ష అబిమానులు, లౌకిక, ప్రజాతంత్ర, అభ్యుదయ వాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గం అభ్యర్థి భూక్యా వీరభద్రం విజ్ఞప్తి చేశారు. నవంబర్ 30న జరిగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో వైరా నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థిగా కామ్రేడ్ భూక్యా వీరభద్రం శుక్రవారం ఉదయం 11 గంటలకు నామినేషన్ వేస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అధ్యక్షతన జరిగే నామినేషన్ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, సిఐటియు జాతీయ నాయకులు మందడపు సాయిబాబు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య హాజరవుతారని తెలిపారు. వీరితో పాటు సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, వైరా, ఎన్కూర్, కొణిజర్ల, కారేపల్లి, జూలూరుపాడు మండలాల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, దొంతెబోయిన నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కుందనపు నరేంద్ర, యాసా నరేష్ తదితరులు పాల్గొంటారని, ఎండిఓ ఆపీసు రోడ్డు, నంబూరి మధు స్థలం వద్ద జరిగే నామినేషన్ కార్యక్రమం, ప్రదర్శన, సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## బిజెపి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆయిజ పట్టణం మాజీ మండల విద్యాధికారి ఎన్.ఐ.మేరమ్మ




గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్09/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

బిజెపి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆయిజ పట్టణం మాజీ మండల విద్యాధికారి ఎన్.ఐ మేరమ్మ. అనంతరం అలంపూర్ నియోజకవర్గంలో గత మూడు దఫాలుగా పురుష అభ్యర్థులకే టిఆర్ఎస్ పార్టీ బి ఫాం కేటాయించింది. అలా కాకుండా ఈసారి మహిళలకు కేటాయించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎన్.ఐ మేరమ్మ నామినేషన్ దాఖలు చేసింది. కానీబిఆర్ఎస్ పార్టీ తన బి ఫారం ను చల్లా అనుచరుడు విజయుడి కి కేటాయించింది.దీంతో ఎన్ఐ మేరమ్మ గురువారం నాడు బిజెపి పార్టీ అభ్యర్థిగా ఒక సెట్, ఇండిపెండెంట్ గా మరో సెట్ ను రిటర్నింగ్ అధికారికి దాఖలు చేశారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులని ఆదుకోవాలి



సూర్యాపేట/నేరేడుచర్ల/నవంబర్ 9 (అక్షరం న్యూస్):-

అకాల వర్షం రావడం ద్వారా పంట చేతికి వచ్చే సమయంలో పండిన వరి పంట అంతా నేలపాలు అయిందని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పాతూరు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు ఈరోజు నేరేడుచర్ల లో పడిపోయిన పంట పొలాలని రైతు సంఘం బృందం పరిశీలించడం జరిగినది రైతు కాలం కాలం కష్టపడి పండించిన పంట మొత్తం పెట్టుబడి పెట్టి తీరా చేతికొచ్చే టైంలో నేలపావటం ద్వారా రైతుకు కన్నీరు మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సాగరు నీళ్లు రాకపోవడంతో వేల రూపాయలు హెచ్చించి బావులు బోర్లు వేసుకుని కొద్దో గొప్పో పంట పండిస్తే తీరా చేతికొచ్చే టైంలో అకాల వర్షంతో పండిన పంట అంతా నేలపాలు అయినదని వెంటనే తెలంగాణ ప్రభుత్వం నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి పదివేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.పరిశీలించిన వారిలో కొదమగుండ్ల నగేష్ ఎడ్ల సైదులు గుర్రం ఏసు పఠాన్ జానీ మిరియాల అంజి తదితరులు పాల్గొన్నారు


## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**- మహా అన్నదానం**

సూర్యాపేట/ నేరేడుచర్ల/ నవంబర్ 9 ( అక్షరం న్యూస్):-

నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఏకాదశి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులచే వేదమంత్రాలతో కన్నుల పండువగ నిర్వహించారు, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి వేద పండితులు ఇరవంటి శ్రీపాద శర్మ, సంతోష్ ,విష్ణుమూర్తిల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక సుప్రభాత సేవ పంచామృత సహిత నానా గంధ అన్న దికా బిషేకం, లక్ష పుష్పార్చన, పూజలు చేశారు, అత్యంత సంప్రదాయ సిద్ధంగా వేద మంత్రోచ్చనల మధ్య నిర్వహించిన కళ్యాణం మహోత్సవాన్ని తిలకించడానికి అత్యధిక భక్తులు రావడంతో ఆలయ పరిసర ప్రాంతం మొత్తం గోవింద నామ స్మరణతో మార్మోగింది, అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, సాయంత్రం భక్తిశ్రద్ధలతో పవళింపు సేవ జరిపారు, ఆలయ ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాసరావు, పాల్వాయి రమేశ్ లు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచకొండ రామ్మోహన్ రావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత. కోశాధికారి ఈగ భాగ్యలక్ష్మి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు గొల్ల సుధాకర్, మాశెట్టి లక్ష్మయ్య, కట్టా గణేష్ రెడ్డి బండి శ్రీధర్ రెడ్డి నర్సింగ్ రాంబాబు ఊటుకూరి నటరాజ్ వెంకన్న, కిషోర్, కట్ట గణేష్, ఉప్పల పుల్లయ్య , ఉప్పల కృపాకర్ ,రాచకొండ శ్రీనివాసరావు, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, జగని సురేష్ ఈగ శ్రీనివాసరావు, ఇనపాల పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు




## నామినేషన్లు వేసిన కాంగ్రెస్ అభ్యర్థులు గడ్డం వివేక్,కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

- చెన్నూరులో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్
- మంచిర్యాలలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాలబ్యూరో,నవంబరు9, (అక్షరం న్యూస్): మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ఆ క్రమంలో చూస్తే..ఆయన భార్య సురేఖ,సోదరుడు సత్యపాల్ రావు,కుమారుడు చరణ్ రావు,కోడలు శైలజ లతో కలిసి ఆరోజు నామినేషన్ ధాఖాలు చేశారు.ఆ నేపథ్యంలోనే రిటర్నింగ్ అధికారి(ఆర్డీవో)రాములుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఆ నామినేషన్ దాఖలు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. మంచిర్యాల నియోజకవర్గం నలుమూలల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ప్రేమ్ సాగర్ రావు నివాసంకు తరలివచ్చారు.అక్కడ నుంచి ఐ బీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ జరిపారు.కాగా డప్పు చప్పుళ్ళు,మహిళల కోలాటాలు,రెపరేపలాడిన కాంగ్రెస్ జెండాలు ఆ ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పెద్ద సంఖ్యలో యువకులు,మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు.ఆ ర్యాలీలో మిత్ర పక్షమైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్,పట్టణ కార్యదర్శి ఖలందర్ ఖాన్,ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా కార్యదర్శి మేకల దాసు,బీఆరెస్ కు చెందిన మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి సోదరుడు గడ్డం అచ్యుతం రెడ్డి పాల్గొన్నారు. ఆ సందర్భంగా పి ఎస్ ఆర్ మాట్లాడుతూ టికెట్ కేటాయించిన పార్టీ అధిష్టాన కు ప్రేమ్ సాగర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల్లో నిరంతరం తిరుగుతూ సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా కరోన సమయంలో ప్రజలకు ఎమ్మార్పీ ధరకు రేమిడీసీవర్ ఇంజక్షన్ ఇప్పించి ప్రాణాలు కాపాడినట్లు చెప్పారు.తాగునీరు సమస్య ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసినట్లు తెలిపారు.బతుకమ్మ పండగకు చీరలు, రంజాన్ కానుకలుగా చీరలు పంపిణీ చేశామన్నారు.అధికారం లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశామని ప్రజలు తప్పకుండా ఆదరించి గెలిపిస్తారని ప్రేమసాగర్ రావు ధీమా వ్యక్తం చేశారు.



## సరిలేరు నీకెవ్వరు...

- ఊరంతా బడే నాగజ్యోతి అక్క గెలుపు కోసమే
- మదినిండా మనసు నిండా
- ఇమందికే మా మద్దతు
- ఇకనైనా మార్పు కోసం ప్రయత్నిస్తాం

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 9 (అక్షరం న్యూస్)**

ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది బడే నాగజ్యోతి ఎన్నికల ప్రచార జోరు ప్రధాన పార్టీ నేతలు బేజార తెల్లారేసరికి రోజుకొక కండువాను మార్చి నమ్మిన కార్యకర్తలను నట్టేట ముంచి వారి వారి స్వలాభం కోసం జోరుగా విమర్శించిన పార్టీలోనే గుట్టు చప్పుడు కాకుండా చేరిపోతున్నారు. ఇంతకాలం ఉన్న కార్యకర్తలకు నొప్పి తెలవకుండా వెన్నుపోటు పొడిచి ఎన్నికల్లో వచ్చే కాసులను దండుకోవాలని కాదనకుండానే కాకమ్మ కథలు చెప్పి ఏకంగా మోసం చేస్తున్న నేతలకు సరైన బుద్ధి చెప్పాలంటే నీతిమాలిన రాజకీయాలకు పాదరేసి స్వార్థపూరిత రాజకీయాలను ఉతికి పారేసి నిస్వార్థ సేవకురాలయిన ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ ఎస్ అభ్యర్థి ఇమంది నాగ జ్యోతి వైపు జనం చూస్తున్నారంటే నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ఇదేనా ములుగు నియోజకవర్గ అభివృద్ధి అంటూ నాడు నేడు పాలకుల పాలనపై ఎండగడుతూ ప్రజలను చైతన్య పరిచే ఇమంది బడే నాగజ్యోతి కే మా మద్దతు అంటూ ములుగు నియోజకవర్గం ప్రజలు ఆయన రాక కోసం ఎదురుచూస్తున్నారు. మదినిండా మనసు నిండా మా మద్దతు నీకేనంటూ ఇమంది నాగజ్యోతి కి నీరాజనాలు పలుకుతున్నారు. జరుగుతున్న రాజకీయ సమరంలో సాగిపో మిత్రమా సరిలేరు నీకెవ్వరు ఊరి జనమంతా బడే నాగజ్యోతి వెంటే అన్ని వర్గాల ప్రజలు వారి వారి మద్దతును తెలుపుతున్నారు. మీరు మారండి కొత్త మార్పును తెండి అనే నినాదంతో కోమట్లగూడెం లో గురువారం చేపట్టిన ప్రచారంలో ముందుకు సాగుతున్న ఇమంది బడే నాగజ్యోతి కి జరుగుతున్న ఎన్నికల్లో విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఇక మంది బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఊరురా వినూత్న ప్రచారాలు చేపడుతూ ఓటర్ దేవుళ్లను చైతన్యవంతులుగా చేసి ఈసారి ఎన్నికల్లో కొత్త మార్పుతో పాటు కొత్త తీర్పును సైతం తీసుకురావాలని ప్రజలు నవ చైతన్యాన్ని తీసుకొస్తున్నానని అన్నారు. తన స్వార్థం కోసం అవసరం వచ్చినప్పుడే ప్రజల మధ్యకు వచ్చే నేతలను నమ్మకండి.. నిస్వార్థంగా ప్రజల తోటి ఉంటూ వారి సమస్యల సాధన కోసం పరితపిస్తూ పట్టుబట్టి సాధిస్తూ శ్రమిస్తున్న వారికి మీ అమూల్యమైన ఓటు వేసి నాగ జ్యోతి అక్క ను గెలిపించాలని ఓటరు దేవుళ్లను కోరుతున్నాం అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆమె వెంట దుర్గం వెంకటలక్ష్మి చేన్నూరి విజయలక్ష్మి సీనియర్ పాత్రికేయులు దుర్గం మురళి నేత రవి వేణు ఇమంది నారాయణ సాంబయ్య తదితరులు ఉన్నారు.

## వైరా అయ్యప్ప స్వామి దేవాలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క దంపతులు..

- మాలోతు రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు..
- వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాలోతు రాందాస్ నాయక్ నామినేషన్ దాఖలు...



ఖమ్మం/ వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ కేంద్రంలోని శాస్త్రా నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం నెమలి వేణుగోపాల స్వామి దేవాలయంలో మధిర ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేస్తున్న సందర్భంగా నామినేషన్ పత్రాలకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క దంపతులు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు చేయించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాలని మధిర వైరా నియోజకవర్గాల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క రాక సందర్భంగా వైరా లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి దానియేలు, శీలం వెంకట నర్సిరెడ్డి, నాయుడు సత్యనారాయణ, రామ్ పూడి రోశయ్య , సీతారాములు, పొదిలి హరినాథ్, పలువురు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం..

సాధన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం వైరా నియోజవర్గ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాలోతు రాందాస్ నాయక్ తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి దానియేలు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో బాల్కసుమన్,మంచిర్యాలలో దివాకర్రావు నామినేషన్ దాఖలు

**రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పణ**




మంచిర్యాలబ్యూరో,నవంబరు9, (అక్షరం న్యూస్): చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ గురువారం ఉదయం చెన్నూర్ ఆర్డీవో కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి దత్తుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.ముందుగా స్థానిక జగన్నాధ ఆలయంలో ఆయన సతీ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండల ఎంపీపీ మంత్రి బాపు,మాజీ జెడ్పీటీసీ బెల్లంకొండ కరుణసాగర్ రావు,సీనియర్ నాయకులు సర్వోత్తమరెడ్డిలతో కలిసి ఆరోజు నామినేషన్ దాఖలు చేశారు.ఆ తరుణంలో చెన్నూరు ఆర్డీవో కార్యాలయం వద్ద కాంగ్రెస్,బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య కొద్దీ సేపు తోపులాట జరిగింది.కాగా కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి,బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ఒకేసారి ఆ రోజు నామినేషన్ కు రావడంతో ఆ ఘటన చోటు చేసుకుంది.

### మంచిర్యాలలో నామినేషన్ దాఖలు చేసిన నడిపెల్లి దివాకర్రావు

మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ఆ నేపథ్యంలోనే నామినేషన్ దాఖలు చేస్తున్న శుభ సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని సాయిబాబా ఆలయం,విశ్వనాథ ఆలయం,పంచముఖ ఆంజనేయ ఆలయంలో ఆరోజు దివాకర్ రావు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రిటర్నింగ్ అధికారికి ఆయన యొక్క నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## లోక కళ్యాణార్థం కొరకు ఆది శీనన్నను గెలిపించాలి...!

**అన్నా అంటే పలికే మనిషి. మన గ్రామంలో ఉండి మన బాగోగులు చూసుకునే వ్యక్తి మన ఆది.**




రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 09 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం 12, 14 వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని మాజీ కౌన్సిలర్ తుమ్ మధు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది.6 గ్యారెంటీనా పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుపైన ఓటు వేసి ఆది శ్రీనివాస్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బింగి మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు చిలుక రమేష్, పుల్కం రాజు, పులి రాంబాబు, పాత సత్యలక్ష్మి, కూరగాయల కొమరయ్య, అడ గట్ల అనిత, కూర దేవయ్య, కనికరపు రాకేష్, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉపేందర్, ఖమ్మం గణేష్, ఆడెపు మల్లేశం తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంది...

- కరెంట్ కష్టాలు లేని తెలంగాణ రాష్ట్రం..
- అభివృద్ధి కీ కేరాఫ్ కేసీఆర్..
- మదన్ మదన్ లాల్ ను బారి మెజారిటీ తో గెలిపించాలి..
- వైరా లో ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం/వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంది ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కరెంటు కష్టాలు లేవు అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు, గురువారం వైరా లో స్థానిక రింగ్ రోడ్డు వద్ద జరిగిన సమావేశంలో సభలో వైరా నియోజకవర్గ బిఆర్ఎఫ్ పార్టీ అభ్యర్థి బానోత్ మాదన్ లాల్, ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ మదన్ లాల్ రాములు నాయక్ ఇద్దరు జొడెడ్లు,వైరా ఇంతకు ముందు ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా వుంది తెలంగాణ ఎర్పడకు ముందు కరెంట్ కష్టాలు చెప్పానేనివి,తెలంగాణ వచ్చిన తర్వాత నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతుంది.తెలంగాణ జరుగుతున్న అభ్యర్థి దేశంలో ఏ రాష్ట్రంలో జరగడం లేదు.మదన్ లాల్ ను గెలిపించుకుంటే అభివృద్ధి కీ ఎలాంటి ధోకా లేదు.మదన్ లాల్ కారు గుర్తు పై ఓటు వేసి బారి మేజర్టి తో గెలిపించాలి అన్నారు. వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయడం ధ్యేయంగా పని చేస్తున్నా బీఆర్ యస్ శ్రేణులు కృతజ్ఞతలు.ఎ గ్రామంలోని పోయిన ప్రజలు బ్రాహ్మ రథం పడుతున్నారు. తెలంగాణ కి ముందు తెలంగాణ తర్వాత పరిశీలించండి,పింఛన్ పెంచిన ఘనత కేసీఆర్ ది,.కేసీఆర్ వచ్చిన తర్వాత రైతు బంద్,దళిత బంద్,కేసీఆర్ కీట్,గొర్రెల పంపిణీ,మిషన్ భాగీరథి,మిషన్ కాకతీయ,ప్రాజెక్టులు నిర్మాణం,కంటి వెలుగు,24 గంటల కరెంటు, రైతు భీమ మరియు మరికొన్ని సంక్షేమ పథకాలు వచ్చినవి.వారెంటీ లేని వారు గ్యారంటీ గురించి మాట్లాడుతున్నారు,ఖమ్మం జిల్లా కు సీత రామా ప్రాజెక్టు ఏర్పాటు, ప్రభుత్వ హాస్పటల్ కార్పోరేట్ వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్,కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు పై పలు రాష్ట్రాల ప్రజలు పాలకులు అధ్యయనం చేస్తున్నారు.మీలో ఒకడిగ సెవ చేసే భాగ్యం కలిపించే అందుకు కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలి అన్నారు.ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి అవుతారు, మదన్ లాల్ ను గెలిపిస్తె అభివృద్ధి జరుగుతుంది.కొంతమంది స్వార్ధపరులు మాట్లాడుతున్నా మాటలు వారి వివేకం కి వదిలేస్తున్న జంపు జిలనిల గురించి అవసరం లేదు.మైడి రాష్ట్రం అభివృద్ధి లో వెనక ఉంది తెలంగాణ అభివృద్ధి లో ముందు ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయకపోతే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు హరించుకుపోతాయి...




మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 9/అక్షరం న్యూస్:-ఓటు హక్కు వినియోగించుకోకపోతే స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు హరించుకుపోతాయని ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోతామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.గురువారం నాడు కేసముద్రం మండలంలో విస్తృతంగా పర్యటించి పోలింగ్ కేంద్రాల వసతుల కల్పన పర్యవేక్షణతో పాటుగా భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఓటరు చైతన్య అవగాహన కార్యక్రమంలో భాగంగా స్లీప్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని యువతను ఉత్తేజపరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ..ఓటు హక్కు వినియోగించుకోవడం అనేది జన్మ హక్కుల భావించాలన్నారు.ఓటు హక్కు వినియోగించుకోకపోతే వ్యక్తిగత భావ స్వేచ్ఛను విడనాడినట్లేనని ప్రజాస్వామ్యంలో విలువ కోల్పోతామన్నారు.ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమని,అంది వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ మార్పు అనేది యువతనుండే మొదలవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.మతాలు కులాలు వర్గాలు భాషలు ఎన్నైనా భావం ఒకటేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.మనదేశంలో 141 కోట్ల జనాభా ఉందని,అందులో కేవలం 60 శాతం మాత్రమే ఓటు నమోదు అయితున్నదని ఇది యువత ఆలోచించవలసిన విషయం అన్నారు.ఎన్నికలలో సరైన నాయకుడిని ఎన్నుకునే హక్కు యువతకే ఉందని ఆ రీతిలో విశ్లేషణ చేయాలన్నారు.బావి భారత పౌరులని అమూల్యమైన ఉజ్వల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.తాత్కాలిక తాయిలాలకు అత్యంత విలువైన ఓటు హక్కును విక్రయించుకోరాదని ప్రలోభాలకు లొంగిపోరాదని ఒత్తిడికి గురికారాదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 80 సంవత్సరములు దాటిన వయవృద్ధులు దివ్యంగులు తో మాట్లాడి వారి సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.సమస్యలపై తక్షణం స్పందిస్తామని సమస్యలు ఉంటే తెలపాలని అన్నారు.తెలంగాణ సాంస్కృతిక సారథులు ఓటు హక్కు పొందటం వినియోగించుకోవడం వంటి పలు అంశాలపై పాటలు పాడి యువతను ఆలోచింపజేశారు. బేరువాడ,కాట్రపల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ర్యాంపు నిర్మాణాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వీల్ చైర్ వచ్చి వెళ్లేలా ర్యాంపులు ఉండాలని తెలియజేశారు.పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్న లైటింగ్ సౌకర్యాలను పరిశీలిస్తూ త్రీ పిన్స్ సౌకర్యం కల్పించాలన్నారు.వెబ్ కాస్టింగ్ నిర్వహణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య,జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి,కేసముద్రం తాసిల్దార్ దామోదర్,ఎంపీడీవో రవీందర్,సిడిపిఓ డెబోరా,స్వప్న,అంగన్వాడి సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు....

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు



కరీంనగర్, మానకొండూరు నవంబర్ 09 (అక్షరం న్యూస్)

మానకొండూరు మండలం కొండపల్కల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని మళ్లీ ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొండపల్కల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నలగొండ రాములు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మానకొండూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షులు రవీంద్ర చారి, గంగిపల్లి ఎంపిటిసి సంపత్, నాకిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి, మాడ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వాలను ఓడించాలి...



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 9/అక్షరం న్యూస్:-మతతత్వ పార్టీ బిజెపి,నియంత పాలన కొనసాగిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాలను ఓడించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్,మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధర్మన్న భవన్ (సిపిఐ కార్యాలయం) లో సిపిఐ మండల ఆర్గనైజింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చొప్పరి శేఖర్,మంద భాస్కర్ మాట్లాడుతూ..దేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతూ దళితులు,క్రిస్టియన్లు,ముస్లిం పై దాడులు కొనసాగిస్తూ కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూరే విధంగా,కార్మికుల శ్రమను కేంద్ర బిజెపి ప్రభుత్వం దోచుకుంటుందని ధ్వజమెత్తారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు రాష్ట్రంగా,ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పు తెలంగాణగా కెసిఆర్ ప్రభుత్వం మార్చింది అన్నారు.గత ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు,డబుల్ బెడ్ రూమ్,దళితులకు మూడెకరాల భూమి,ఇంటికో ఉద్యోగం,నిరుద్యోగ భృతి,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ తదితర హామీలను అమలు చేయకుండా మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం మాటల గారడితో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కేందుకు కేసీఆర్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యోగులు,కార్మికులు,నిరుద్యోగులు తమ హక్కుల కోసం పోరాటం చేస్తుంటే ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేస్తూ ప్రశ్నించే గొంతుకలను నొక్కుతుంది అన్నారు.రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ గురించి కనీసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకపోవడం విద్యార్థి,నిరుద్యోగ వ్యతిరేక విధానాలకు నిదర్శనం అన్నారు.రాబోయే శాసనసభ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ లను ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కాసు సాయి చరణ్,దాసరి లింగస్వామి,చొప్పరి శరత్ తదితరులు పాల్గొన్నారు...

## మదన్ లాల్ సమక్షంలో 20 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరిక..

**కండవ కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన భానోత్ మదన్ లాల్...**



ఖమ్మం/ వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి కండవు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నివేళ అండగా ఉంటానని ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధిలో మీరందరూ భాగస్వామ్యం కావడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు బిజెపి అభ్యర్థి దుర్గం అశోక్ నామినేషన్ సమర్పణ

**రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలాలు**



మంచిర్యాలబ్యూరో,నవంబరు9, (అక్షరం న్యూస్) : మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం యొక్క భారతీయ జనతా పార్టీ-బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దుర్గం అశోక్ గురువారం చెన్నూరులో రిటర్నింగ్ అధికారికి ఆయన యొక్క నామినేషన్ పత్రాలు ఎట్టకేలకు దాఖలు చేసారు.ఆ కార్యక్రమంలో దుర్గం అశోక్ సతీమణితోపాటు మహారాష్ట్ర మాజీ క్యాబినెట్ మంత్రి ప్రస్తుత రాలేగావ్ ఎమ్మెల్యే అశోక్ రమాజి యూకే,బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ను గద్దె దించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చిన వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్



ఖమ్మం/ వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ను గద్దె దించడమే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు...ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరా నియోజకవర్గ అభ్యర్థి రాందాస్ నాయక తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తనకు మద్దతు తెలపాలని కోరారు. నవంబరు 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సమావేశంలో ఏకాభిప్రాయంతో మద్దతు పలికారు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించటమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు చెరుకూరి. చలపతిరావు, నియోజకవర్గస్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, దాసరి డానియల్, వెంకట నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొంగులేటి శీనన్న పై బీ.ఆర్ ఎస్ ప్రభుత్వం ఓటమి భయం చేత

- అక్రమంగా చేయిస్తున్న ఐటీ దాడుల ను ఖండించాలి..
- పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకలమల్లి బాబు యాదవ్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

ఎన్నికలు జరగకముందే ఓటమిని అంగీకరించి, జీర్ణించుకోలేక ఓటమి భయం చేత రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల ఇండ్లపై, కార్యాలయాలపై ఎన్నికల ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేక బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగంతో బి ఆర్ ఎస్,బిజెపి కుమ్మక్కై ఎన్నికలవేళ ఐటీ దాడులు చేయిస్తున్నదని, ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని, దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని పొంగులేటి ప్రధానాంచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వ్యాఖ్యానించారు. ఈ దాడుల వలన కాంగ్రెస్ కార్యకర్తలు భయపడరని, ఇంకా ఎన్ని కుట్రపూరిత మోసాలు చేసినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, ధీమా వ్యక్తం చేశారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు అన్నట్లుగా పొంగులేటి శీనన్న గెలుపుని కాంగ్రెస్ పార్టీ గెలుపునికూడా బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసే కుట్రలు, కుతంత్రాలు మోసాలు ఏవి కూడా గెలుపును ఆపలేవని, ఏదైనా ఉంటే ఎన్నికల రణక్షేత్రంలో తేల్చుకోవాలని, ప్రజల తీర్పును శిరసా వహించాలని, అంతేకానీ ఇలాంటి పిరికిపంద చర్యలు మానుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బమ్మిడి శ్రీనివాస్, మేకపోతుల మహేష్, బండి ఉపేందర్, బండి లక్ష్మీనర్సు, మచ్చ శాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, బానోత్ నరసింహ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వైరా లో నామినేషన్ వేసిన బాణోత్ మదన్ లాల్..

**పాల్గొన్నా ఎంపీ నామ నాగేశ్వరరావు,ఎమ్మెల్యే రాములు నాయక్**



ఖమ్మం/ వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ గురువారం వైరా లో నామినేషన్ దాఖలు చేశారు .ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి భారీగా జన సమూహంతో ర్యాలీ తో బయలుదేరిన మదన్ లాల్ కు ప్రజలు స్వాగతం పలికారు. వైరా తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి సత్యప్రసాద్ ఐఏఎస్ కు మూడు చెట్ల నామినేషన్ మదన్ లాల్ దాఖలు చేశారు .ఈ నామినేషన్ కార్యక్రమం వైరా లో కోలాహాలంగా జరిగింది.పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు మార్గాలని వీడనాడి జీవితంలో ఉన్నత స్థానంలో ఎదగాలి :

- న్యాయ సేవలు అర్హులైన వారు ఉచితంగాపొందవచ్చు...
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్..




భద్రాద్రిజిల్లా /పాల్వంచ /నవంబర్ 9/అక్షరం న్యూస్ :

సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి, చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించేందుకు న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు. ఇది1995 నవంబరు 9వ తేదీన అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి ఇదే రోజున ప్రతి ఏటా జాతీయ న్యాయ సేవా దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పాల్వంచలో జాతీయ న్యాయ సేవ దినోత్సవం నవంబర్ 9 సందర్భంగ జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి ముఖ్య అతిథిలుగ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు చెడు మార్గాలని వీడనాడి జీవితంలో ఉన్నత స్థానంలో ఎదగాలని అందుకు క్రమశిక్షణ, ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. అంబేద్కర్ సిద్ధాంతాలు ఆచరణీయమని కొనియాడారు. ఆంగ్లం పై పట్టు సాధించడం ద్వారా ఉన్నత లక్ష్యాలకు చేరువవుతారని తెలిపారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని, చరవాణికి దూరంగా ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మాట్లాడుతూ... న్యాయ సేవలు అర్హులైన వారు ఉచితంగా పొందవచ్చని చెప్పారు. ప్రతీ ఒక్కరూ న్యాయ సేవలు ఉపయోగించుకోవచ్చు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ గవర్నర్ సిహెచ్ శివప్రసాద్ , చీప్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, క్రీడా కారదర్శి పిట్టల రామారావు, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు, అసిస్టెంట్ కౌన్సిల్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, న్యాయవాది అనుబ్రోలు రాంప్రసాదరావు, కళాశాల ప్రిన్సిపల్ శంకర్రావు, లైన్స్ క్లబ్ రీజినల్ మేనేజర్ చలపతిరావు, ప్రెసిడెంట్ కేదారేశ్వర రావు, సెక్రటరీ ఆర్ ప్రసాద్ రావు, ట్రెజరర్ ఎండి రంజాన్, జీకే అన్నపూర్ణ,మనోరమ, మెండు రాజమల్లు, తోట మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## బ్యాంకు అప్పు తీరింది.. కుదువ పెట్టిన బంగారం ఇప్పించండి

**అధికారులను వేడుకున్న దంపతులు**



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) నవంబర్ 9:

బ్యాంకులో తీసుకున్న రుణం తీర్చిన అధికారులకు సకాలంలో చెల్లించిన కదువ పెట్టిన బంగారు ఆభరణాలు ఇవ్వాలని కోరుతూ అధికా రులను ఆశ్రయించిన సంఘటన మండలంలోని కంచనపల్లి గ్రామంలో చోటు చేసుకున్న వైనం వెలుగులోకి వచ్చింది, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన ఇల్లందుల విజయమ్మ- బిక్షపతి దంపతులకు కంచనపల్లి పిఎసిఎస్ లో పనిచేసిన సీఈవో వంగ శ్రీనివాస్ గత ఆరు సంవత్సరాల క్రితం ఎనిమిది తులాల బంగారు ఆభరణాలను కుదువపెట్టి జనగామలోని డిసిసిబి బ్యాంకులో అప్పు ఇప్పిస్తామని చెప్పి బంగారం కుదువబెట్టి కొంత మొత్తం నగదును ఇప్పించాడు. బాధితులు తీసుకున్న అప్పును వాయిదా పద్ధతుల్లో చెల్లెస్తూ వస్తున్నారు. ఇదే క్రమంలో బాధితులు చివరికి బకాయి లక్ష రూపాయలు ఉండగా సీఈఓ వంగ శ్రీనివాస్ బాధితులను తీసుకొని బ్యాంకు అప్పును చెల్లిచేందుకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన శ్రీనివాస్ బాధితుల వద్ద నుండి రూ. లక్ష నగదును తీసుకొని బ్యాంకు అప్పును తీర్చిన్నట్లు రికార్డులో పేరును నమోదు చేసుకున్నాడు. కుదువపెట్టిన బంగారు ఆభరాణాలను ఇవ్వమని బాధితులు సీఈఓను కోరగా నానా ఇబ్బందులకు గురి చేస్తూ రని వాపోయారు,ఇదే విషయంపై గత మూడు నెలల క్రితం గ్రామంలో ఉన్న పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టగా బాధితులు బ్యాంకు అప్పు క్లియర్ చేసినప్పటకి బంగారం ఇవ్వలేదని సాక్షులు సైతం పెద్దలకు చెప్పడం జరిగింది.పంచాయతీ పెద్ద మనుషులు బాధితులకు సీఈఓ వంగ శ్రీనివాస్ ఐదు తులాల బంగారం, లక్ష నగదు ఇచ్చే విధంగా తీర్మానం చేసారు.ఆ తీర్మానం నచ్చకపోవడంతో బాధితులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై అధికారులు పట్టించుకోవడంలేదని తమపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేసి అభరణాలు ఇప్పించి సీఈఓ వంగ శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## బాలల హక్కుల రక్షణపై అవగాహన సదస్సు



హనుమకొండ/భీమదేవరవల్లి/ నవంబర్ 9 (అక్షరం న్యూస్) భీమదేవరపల్లి మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా భేటి బచావో భేటి పడావో అనే నినాదం తో బాలల హక్కుల రక్షణ కోసం అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసినట్లు సిడిపిఓ స్వరూప రాణి తెలిపారు. ఈ నెల 8 నుండి 14 వ తేదీ వరకు పలు ప్రాంతాల్లో, విద్యాసంస్థల్లో బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. అందులో భాగంగా కేజీబీవీ విద్యాలయంలో బాలల హక్కుల రక్షణ పై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. జీవితంలో గెలుపు, ఓటములు సహజమని అన్నారు. బాల్యవివాహాల వలన కలిగే అనర్ధాల గురించి, లైంగిక వేధింపుల వలన కలిగే అనర్ధాల గురించి ఉదాహరణలతో వివరించారు. బాలలు అత్యవసర పరిస్థితుల్లో జాతీయస్థాయిలో పిల్లల రక్షణ కోసం 1098 ఉచిత ఫోన్ నెంబర్ 24 గంటలు పని చేస్తుందన్నారు. బాలల హక్కుల గురించి ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చని, భయపడాల్సిన అవసరం లేదని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. పిల్లల హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ సునీత, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కళ్యాణి, సూపర్వైజర్స్ సుశీల, అనితా దేవి, కేజీబీవీ ఎస్ ఓ జ్యోతి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బూర్జువా పార్టీలకు ముళ్లకర్ర సీపీఐ (ఎం) రాజకీయ దళారీలకు ప్రజా పోరాటాలకు పోటీ

- బీజేపీని ఓడిరచే శక్తి సీపీఐ(ఎం) ఒక్కటే..
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధి లేదు..
- బీజేపీకి భయపడి బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోలేదు..
- కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు హ్యాండిచ్చే పార్టీ ఖమ్మం, పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థుల
- నామినేషన్ సందర్భంగా బహిరంగసభలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

అవకాశ వాద పార్టీలకు కాకుండా సీపీఐ (ఎం)కు వేసే ప్రతి ఓటు ఆయుధమని, మిగతా పార్టీలకు వేసే ఓటు బేరమని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. సీపీఐ (ఎం)కు వేసే ఓటు పోరాటానికి, రెండో ఓటు అవకాశవాద పార్టీలను కడిగిపారేసేందుకు అన్నారు. వామపక్షాల అవసరమేంటో రుజువు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బూర్జువా పార్టీలకు సీపీఐ(ఎం) ముళ్లకర్ర అన్నారు. అవకాశవాద పార్టీలకు గుణంపాఠం చెప్పాలన్నారు. ఖమ్మం, పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా స్థానిక పెవిలియన్‌గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన బహిరంగసభలో రాఘవులు ప్రసంగించారు. నీటి వనరుల కోసం పాదయాత్ర చేసిన ఘనత సీపీఐ(ఎం) అభ్యర్థులకే ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాటం చేసింది కూడా తమ పార్టీ అభ్యర్థులేనన్నారు. డబ్బులు సంపాదించుకొని, ఆ డబ్బులను ఏం చేసుకోవాలో అర్థం కాకుండా ఓట్లు కొనుగోలు చేసే వాళ్లను ఓడిరచాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోవాలంటే బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలను గెలిపించకూడదన్నారు. వామపక్షాలను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్, బీజేపీని ఓడిరచమనే సీపీఐ(ఎంఎల్) కాంగ్రెస్‌కు ఓట్లేయమనడం సహేతుకం కాదన్నారు. వామపక్షాలకు కాకుండా బూర్జువా పార్టీలకు ఓట్లేస్తామనడం సరికాదన్నారు. వామపక్షాలు కాకుండా ఇంకా ఎవరు ఆలోచన చేస్తారన్నారు. రాజకీయాలను ఉద్యమ రాజకీయాలుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. పదవులను అనుభవించడానికి కాదు...వాటి కోసం వెంపర్లాడాల్సిన అవసరం లేదన్నారు. అత్యధిక ఓట్లు సాధించి...సీపీఐ(ఎం)కు ఉన్న బలాన్ని రుజువు చేయాలని కోరారు.

### శాసనసభలో కమ్యూనిస్టులు లేనిలోపం కనిపిస్తోంది..

తెలంగాణ శాసనసభలో కమ్యూనిస్టులు లేనిలోపం కనిపిస్తుందన్నారు. ఒక్క కమ్యూనిస్టు ఉన్నా ఆ శాసనసభ రూపు రేఖలే మారిపోతాయన్నారు. శాసనసభ ప్రజావేదికగా కాకుండా బూతుల వేదికగా మారిందని తెలిపారు. అస్సలు సమావేశాలే జరపకుండా ప్రజాస్వామ్యాన్నే ఖూని చేసే పద్ధతి కొనసాగుతుందన్నారు. శాసనసభలో కమ్యూనిస్టు ఎమ్మెల్యే ఒక్కరున్నా ప్రజా వేదికగా మారుతుందన్నారు. పరస్పరం నిందించుకునే బూర్జువా పార్టీలకు ముళ్ల కర్రలాగా పనిచేస్తుందన్నారు. మిగతా పార్టీల అభ్యర్థులకు డబ్బుల సంచులు ఉండొచ్చు.. .అంతుమించి అవకాశవాదం ఉండొచ్చు...ఇవ్వాళ ఏ పార్టీలో ఉన్నారో...రేపు ఏ పార్టీలో ఉంటారో కూడా వారే చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. రాజకీయాలతో మ్యూజికల్ చైర్స్ ఆడుకునే వాళ్లను గెలిపించుకోవాలా? నిరంతరం ప్రజలు, ప్రజా ఉద్యమాల కోసం పనిచేసే వాళ్లను గెలిపించుకోవాలా? ఆలోచన చేయాలన్నారు. మార్క్సిస్టు పార్టీని బలహీనం చేసి తమ అక్రమాలను అడ్డు అదుపులేకుండా కొనసాగించాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ లక్ష్యానికి మనం అవకాశం ఇద్దమా? ప్రజల తరఫున పోరాడే వారిని గెలిపించుకుందామా? అని ప్రశ్నించారు. ప్రజలు చారిత్రక నిర్ణయాన్ని తీసుకుని సీపీఐ(ఎం) అభ్యర్థులను బలపరచాలని కోరారు.

### బీజేపీని ఓడిరచడమే లక్ష్యం..

దేశంలో బీజేపీని ఓడిరచాలనే లక్ష్యంతో ఒకరికొకరు పడని పార్టీలను కూడా సీపీఐ (ఎం) ఐక్యం చేస్తుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్న ప్రతి ఒక్కర్నీ ఆహ్వానించేలా తమ పార్టీ విధానాన్ని రూపొందించుకున్నామన్నారు. కేరళలో కాంగ్రెస్, బెంగాల్‌లో తృణమూల్‌తో తగాదాలున్నా బీజేపీని ఓడిరచేందుకు సహకరిస్తున్నామన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కొంత ప్రయత్నం చేసిందన్నారు. అలాంటి స్థితిలో మునుగోడులో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ గొప్ప పార్టీ అనో...ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తెస్తా ఉందనో? ప్రజలకు మేలు చేస్తా ఉందనో? కాదన్నారు. రాష్ట్రంలో గత తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసింది సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. పోడు పోరాటం ఎవరు చేశారు? ఇళ్ల స్థలాల గురించి పోరాటాలు చేస్తుంది సీపీఐ(ఎం) కాదా?, కేసులు పెడుతుంది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు.

### బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి లేదు..

బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీని ఓడిరచడానికి బీఆర్ఎస్ ఏమైనా పని కొస్తుందేమో..! అనుకున్నామన్నారు. ఇండియా కూటమిలో భాగస్వాములు కాబట్టి సీపీఐ(ఎం)తో ఎలా కలుస్తామని బీఆర్ఎస్ ప్రశ్నించిందన్నారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కుని ఉందని, బీజేపీకి భయపడి కమ్యూనిస్టులతో పొత్తుకు బీఆర్ఎస్ ముందుకు రాలేదన్నారు. రేపు ఎన్నికలయ్యాక కాంగ్రెస్ ఊపు ఉంటే దాని చంకన, లేదంటే బీజేపీ ఊపు ఉంటే దాని చంకన కేసీఆర్ ఎక్కుతాడని రాఘవులు అన్నారు. గతంలో కాంగ్రెస్ మంత్రివర్గంలోనూ టీఆర్ఎస్ లేదా? ఎవరెన్ని చేసినా అఖిల భారతస్థాయిలో బీజేపీ వ్యతిరేక పోరాటానికి కలిసి వస్తారని తప్ప...ఏదో ఒరగబడుస్తారని కాదన్నారు.

### ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు ఊడిగం చేయాలా?

కాంగ్రెస్ వ్యవహారం కూడా మనకు తెలియంది కాదన్నారు. కాంగ్రెస్ అనే ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చిందన్నారు. కేరళలో సీపీఐ(ఎం)ను ఓడిరచాలని.. .తెలంగాణలో కమ్యూనిస్టుల ఉనికి లేకుండా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నా...ఆ పార్టీ కన్నా బీజేపీ ప్రమాదకారి కాబట్టి కాంగ్రెసున్న ఇండియా కూటమిలో ఉన్నామన్నారు. అంబాని, అదానీలు తప్ప ఈ దేశంలో ఎవరూ లేనట్టు బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తుందన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక్క స్థానం కూడా లేకుండా ఎక్కడికి పోవాలన్నారు. వారికి ఊడిగం చేయడానికి పోవాలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తరఫున ఇప్పుడు పోటీ చేస్తున్నవాళ్లు గతంలో ఎక్కడున్నారు..

.రేపు ఏ పార్టీలో ఉంటారో వాళ్లకైనా తెలుసా? అని ప్రశ్నించారు. వీళ్లు రాజకీయ దళారీలు తప్ప నాయకులు కాదన్నారు. కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు...హ్యాండ్ ఇచ్చే పార్టీ అన్నారు. బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు ఉందా? అని ప్రశ్నించారు. పదవులు, అధికారం తప్ప బీజేపీని ఓడిరచాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు కూడా లేదన్నారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి ఒక్క సీపీఐ(ఎం)కు మాత్రమే ఉందన్నారు. ధనవంతులు, కార్మికులు, వ్యవసాయదారులు, కార్పొరేట్లు, ఉత్పత్తిదారులు దోపిడీదారులకు మధ్య పోటీ ఇదని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు బి.వెంకట్ అన్నారు.

### సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటాం.. తమ్మినేని

ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపిస్తే సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పొత్తుల విషయంలో అనుసరించిన మోసపూరిత వైఖరీని ఆయన వెల్లడిరచారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి అభ్యర్థులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, వై.విక్రమ్, బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్**

**పొన్నం సమక్షంలో పలువురి చేరికలు**



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 9 (అక్షరం న్యూస్)

బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 10 యేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాలో జరిగిన అభివృద్ధి శూన్యమని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని గొల్లపల్లి, ముస్తాఫాపూర్, గట్లనర్సింగాపూర్, రాంనగర్, బొల్లోనిపల్లి, మంగళ పల్లి, రాంనగర్ తండాల్లో పొన్నం ప్రభాకర్ ప్రచారం ముమ్మరం చేశారు. ముందుగా కొత్తకొండ గ్రామంలో పలు పార్టీల నుండి పొన్నం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరికలు జరగగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అసమర్థ ఎమ్మెల్యే పై ప్రజలు విసిగిపోయారని స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజవర్గంలో జరిగిన అభివృద్ధి గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిందేనని, కొత్తగా బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామాన ఇందిరమ్మ ఇల్లు నిర్మించిందని, కానీ ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని తెలిపారు. అనంతరం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నెరవేర్చబోయే 6 గ్యారంటీలను వివరించారు. ఈ కార్యక్రమంలో పొన్నం తో పాటుగా భీమదేవరపల్లి సీనియర్ నాయకులు చిట్టెంపల్లి అయిలయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డా. పెరుమాండ్ల రామకృష్ణ, మాజీ మండల అధ్యక్షులు కేతిరి లక్ష్మరెడ్డి, ఊసకోయిల ప్రకాష్, మాజీ ఎంపిపి అశోక్ ముఖర్జీ, కొత్తకొండ మాజీ దేవస్థాన చైర్మన్ లు చంద్రశేఖర్ గుప్తా, కనుకయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవి, మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప, గజ్జల సురేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్, బొల్లోనిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లి సుమన్, పోల్సాని గోపాలరావు, కన్నెవేన కుమారస్వామి, నేతుల సంపత్, సుదర్శన్ రెడ్డి, ఎదులాపురం తిరుపతి, చంద రాజు, శంకర్, మాడుగుల చింటు, సయ్యద్ బాషా, బోల్లంపల్లి కాంతారావు, మాడుగుల సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రజక సంఘం కమిటీ ఎన్నిక

**నూతన అధ్యక్షులుగా చేరాల తిరుపతి**



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 9 (అక్షరం న్యూస్) హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రజక సంఘం నూతన అధ్యక్షులు గా చేరాల తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల రజక సంఘం గౌరవ అధ్యక్షులు గుడికందుల శంకరయ్య తెలిపారు. గురువారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో రజక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎదునూరి శ్రీధర్, ఉపాధ్యక్షులుగా నాగవెల్లి రాజయ్య, దేవరాజు శంకర్, కోశాధికారిగా గుడికందుల తిరుపతి, సహ కారదర్శిగా నాగవెల్లి మొగిలయ్య, కమిటీ సభ్యులుగా పున్నం రాజు, రాచర్ల సారయ్య, నాగవెల్లి మల్లయ్య, కుడికందుల రంజిత్, గుడికందుల కుమారస్వామి లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

